ANDHRA JYOTI, VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★

Telephone: 74343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.
ఒక మాసానికి	5-50	6-25
మూడు మాసాలకు	16-50	18-25
ఆరు మాసాలకు	32-25	36-50
సంవత్సరానికి	64-50	73-00

సర్క్యులేషన్ మేనేజర్.

ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

123303

డబ్బుకోసమేనా మా చింత? మార్గదర్శి ఉన్నది మా చింత!

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

హైదరాబాదు * సికింద్రాబాదు * విజయవాడ * విశాఖపట్నం * గుంటూరు

సంపుటి 12 :: సంచిక 244 | విజయవాడ, మార్చి 7, 1972 మంగళవారం | 6 పేజీలు :: 18 పైసలు (Inclusive of Excise Duty)

అసెంబ్లీ ఎన్నికలలో ప్రచారకార్యక్రమాల పరిసమాప్తి

రాష్ట్రంలో మిగిలిన 126 నియోజకవర్గాలలో రేపే పోలింగ్

రాజస్థాన్‌లో 67 సీట్లకు మొదటి ఘట్టం పోలింగ్

సగటున 50 నుంచి 55 శాతం పౌరులచే ఓటు హక్కు వినియోగం

మణిపూర్‌లో కూడా ప్రశాంతంగా ఓటింగ్

జైపూర్, మార్చి 6—

రాజస్థాన్ అసెంబ్లీకి మొదటిఘట్టం పోలింగ్ సందర్భంగా నేడు 67 నియోజకవర్గాలలో 52 లక్షలమంది ఓటర్లలో 50 నుంచి 55 శాతం వరకు ఓటు చేశారు.

ఒక్క స్వల్పసంఘటన మినహా పోలింగు ప్రశాంతంగా జరిగినట్టు తెలుస్తున్నది.

అల్వార్ జిల్లా రాంపూర్ నియోజకవర్గం లోని ఒక గ్రామంలో కాంగ్రెస్, స్వతంత్ర పార్టీల ఏజెంట్ల మధ్య కొద్దిపాటి ఘర్షణ జరిగింది.

ఈ నియోజకవర్గంనుంచి అర్థిక మంత్రి శ్రీ కోథారీ పోటీ చేస్తున్నారు. ఈయనకు ఆరుగురు అభ్యర్థులు వున్నారు.

మొత్తం నియోజకవర్గాలు 183. వాటిలో ఈరోజు 67 నియోజకవర్గాలకు పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం 7.30 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది

మొదటి నాలుగు గంటలలోనే 50 శాతం పైగా ఓట్లు పోలైన ప్రాంతం కరౌలి. ఇది పవాయిమధోపూర్ జిల్లాలో వుంది.

ఇప్పటివరకు రాష్ట్రమంతటా పోలింగ్ ప్రశాంతంగానే జరిగినట్టు వార్తలు తెలుపుతున్నాయి. ఎటి అవాంఛనీయ ఘటనలు జరగలేదు.

ప్రొద్దుక్కుతున్న కొలది పోలింగ్ పేర్లన్ల వెలువడ ఓటర్లు క్యూలలో కిలకిడి వున్నారు.

కిషన్‌పోల్ నియోజకవర్గంలో మహిళల పోలింగ్ బూత్ వద్దకు పోలింగ్ ప్రారంభమైన మొదటి రెండు గంటలలోనే 75 మంది మహిళలు ఓటు వేయడానికి వచ్చారు.

ఈ రోజున 25 జిల్లాలలో పోలింగ్ ప్రారంభమైంది, మొత్తం 6903 పోలింగ్ కేంద్రాలు వున్నాయి.

ఈ రోజు పోలింగ్‌లో మొత్తం 345 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు వీరిలో ముఖ్య మంత్రి శ్రీ. బర్కతుల్లాఖాన్. ఆయన మంత్రివర్గ సహచరులు వున్నారు.

రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఆచార్య కూడా పోటీ చేస్తున్నారు. ఈయన కాంగ్రెస్ టిక్కెట్టు లభించనందున ఇండిపెండెంటుగా పోటీచేస్తున్నారు.

ఈ రోజు పోలింగ్‌లో వి అభ్యర్థులలో అయిదుగురు మహిళలు వున్నారు, వీరిలో నలుగురు అధికార కాంగ్రెసు, ఒకరు పాత కాంగ్రెస్ అభ్యర్థులు.

ఈరోజు పోలింగ్ జరుగుతున్న 67 స్థానాలలో కొన్ని వివరాలు:

(మిగతా 3 వ పేజీలో)

తుది ఘట్టంలో 434 మంది పోటీ: ఓటర్ల సంఖ్య మొత్తం 108 లక్షలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 6—

రాష్ట్రంలో ఆఖరిరోజు పోలింగ్ మార్చి 8 వ తేదీన, అసెంబ్లీకి మరి 126 మంది అభ్యర్థులను ఎన్నుకొనేందుకు 108 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ప్రచార కార్యక్రమాలు నేటితో సమాప్తమైనాయి.

తుది రోజున పోలింగ్‌లో పోటీలో వున్న అభ్యర్థులు 434 మంది. 30 నియోజకవర్గాలలో ముఖాముఖి పోటీ, 48 స్థానాలలో ముక్కోణపు పోటీ, 20 స్థానాలలో నలుగురు చొప్పున పోటీ చేస్తున్నారు.

అయిదుగురు అభ్యర్థుల చొప్పున పోటీ చేస్తున్న నియోజకవర్గాలు 14. అరుగురు పోటీ చేస్తున్న స్థానాలు 8. ఏడుగురు అభ్యర్థులు మూడు నియోజకవర్గాలలో, ఎనిమిది మంది ఒక నియోజకవర్గంలోను, తొమ్మిది మంది ఒక నియోజకవర్గంలోను పోటీ చేస్తున్నారు.

తుంగతుర్తి (నల్గొండ జిల్లా) నియోజకవర్గంలో తొమ్మిది మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

ఈ 126 నియోజకవర్గాలలో 13 చోటుకు పైగా పోలింగ్ బూత్స్ ఏర్పాటైనాయి.

రెండవరోజు పోలింగ్ సందర్భంగా పోలింగ్ జరగవలసిన మొత్తం 134 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎనిమిది నియోజకవర్గాలలో-గజపతినగరం, ఉంగుటూరు, (కోస్తా ప్రాంతాలు) కోదూరు, కోయిలకుంట్ల, పాణ్యం (రాయలసీమ) మధిర, కాందూర్ (తెలంగాణా) లనుంచి ఇంతకుముందే కాంగ్రెసు అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నికైనారు.

సమాచార శాఖ మంత్రి శ్రీ అక్కిరాజు వాసుదేవరావు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పోటీ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కేసర జితేంద్రరెడ్డిని ఎదుర్కొని పోటీ చేస్తున్నారు. మిర్యాలగూడెం నుంచి పోటీ చేసేందుకు శ్రీ రెడ్డికి కాంగ్రెస్ టిక్కెట్టు నిరాకరించబడింది.

మహిళా సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి పద్మా భాస్కరరెడ్డి తన మరిదిగారైన శ్రీ పి. రవీంద్రరెడ్డిని గోరంట్ల నియోజకవర్గంలో ఎదుర్కొనబోతున్నారు. తీవ్రమైన పోటీ ఇక్కడి వుంది.

సహకార శాఖమంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం, సివిల్ సప్లయిల మంత్రి శ్రీ దుల్లా సుబ్బారాయుడు బుధవారం నాడు జరుగనున్న పోలింగ్‌లో పోటీలు ఎదుర్కొనబోతున్నారు.

మాజీ ఉపముఖ్యమంత్రి

మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు, దాల్కొండ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు టిక్కెట్టుపై పోటీ చేస్తున్న శ్రీ జి. రాజారాం బూడా రెండవరోజు పోలింగులో వున్నారు.

ఆఖరిరోజు పోలింగ్‌లో మిగిలా కీలకమైన నియోజక వర్గాలు: పెదకూరపాడు: ఇక్కడ పోటీ కాంగ్రెసువాది శ్రీ గిదుగ రామస్వామి రెడ్డి అధికార, కాంగ్రెసు అభ్యర్థి శ్రీపతి మూసాసు ఎదుర్కొనబోతున్నారు.

కాళహస్తిలో మాజీ వ్యవసాయ మంత్రి ప్రస్తుతం తిరుగుబాటు కాంగ్రెసువాది శ్రీ బలరామిరెడ్డి అధికార కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జి. వి. సుబ్బారెడ్డిని ఎదుర్కొనబోతున్నారు.

8 వ తేదీ పోలింగ్‌లో పాలొనే నియోజకవర్గాలు

ఆఖరిరోజున పోలింగులో పాల్గొంటున్న నియోజకవర్గాలు జిల్లాలవారిగా యిస్తున్నాం:

శ్రీకాకుళం జిల్లా

ఇచ్ఛాపురం, హరిశ్చంద్రపురం, పాతపట్నం (షెడ్యూల్డు), పార్వతీపురం, పెద్దమానాపురం, పేరూరు, శ్రీకాకుళం, ఎచ్చెర్ల, పొందూరు.

విశాఖ జిల్లా

గజపతినగరం, భీమునిపట్నం, విశాఖపట్నం-I, శాసి, మాడుగుల, చోడవరం, పరవాడ, పాయకరావుపేట, నర్సీపట్నం.

తూర్పు గోదావరి జిల్లా

కడియం, పెద్దాపురం, ప్రత్తిపాడు, తుని, పిఠాపురం, తాళ్ళరేవు, రామచంద్రపురం, అల్లవరం, కొత్తపేట, రాజోలు,

పశ్చిమ గోదావరి

పాలకొల్లు, ఉండి, పెనుగొండ, తణుకు, అత్తిలి, ఉంగుటూరు, గోపాలపురం, చింతలపూడి,

కృష్ణా జిల్లా

జగ్గయ్యపేట, విజయవాడ, (పశ్చిమ), కంకిపాడు, తిరువూరు, ఉయ్యూరు, ముదినేపల్లి, బందరు, విడుదల,

గుంటూరు జిల్లా

రేపల్లె, దుగ్గిరాల, బాపట్ల, గుంటూరు-II, తాడికొండ, పెదకూర్పాడు, మాచెర్ల, వినుకొండ.

ఒంగోలు జిల్లా

చీరాల, అద్దంకి, పంతనూతలపాడు

కొండపి, కనిగిరి, దర్శి, మార్కాపురం.

నెల్లూరు జిల్లా

ఉదయగిరి, కావ్వూరు, రాపూర్, సర్వేపల్లి, గూడూరు.

చిత్తూరు జిల్లా

కాళహస్తి, సత్యవేడు, పేరంబేడు, బంగారుపాళెం, పలమనేరు, పుదుపల్లి వాయల్పాడు.

కడప జిల్లా

కోడూరు రాయచోటి బద్వేల్, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు

అనంతపురంజిల్లా

గోరంట్ల, హిందూపూర్, మడకశిర, కల్యాణదుర్గ, గుంటి, సింగనమల, తాడిపత్రి

కర్నూలు జిల్లా

ఆలూరు ఆదోని, కోడుమూరు, పత్తికొండ, కోయిలకుంట్ల, పాణ్యం.

మహబూబ్‌నగర్ జిల్లా

నాగర్‌కర్నూల్, షాదీనగర్, మహబూబ్‌నగర్, వనపర్తి, అలంపూర్, మక్తల్,

హైదరాబాద్ జిల్లా

శాంతినగర్, పర్గి చేవెళ్ళ, ఇబ్రహీంపట్నం.

మెదక్ జిల్లా

దోమట్, నర్సాపూర్, సంగారెడ్డి, నారాయణ ఖేడ్, రామాయంపేట.

నిజామాబాద్ జిల్లా

దర్గాకొండ, ఆర్మూర్, బోధన్, నిజామాబాద్.

అదిలాబాద్ జిల్లా

అదిలాబాద్, సిర్పూర్, లక్సెట్టిపేట, చిన్నూరు.

కరీంనగర్ జిల్లా

పెద్దపల్లి, కమలాపూర్, ఇందుర్తి సుల్తానాపూర్, జగ్గారం, నేరెళ్ళ

వరంగల్ జిల్లా

చెరియాల్, జనగాం, నరసంపేట పరకాల, పూర్ హాసనపర్తి, ములుగు.

ఖమ్మం జిల్లా

భద్రాచలం, బూర్గంపాడు, మధిర, పాలేరు,

నల్గొండ జిల్లా

తుంగతుర్తి, హుజూర్‌నగర్, దేవరకొండ, నకిరేకల్, రామన్నపేట, ఆలేరు.

నంద్యాల

నంద్యాల, మార్చి 6— నంద్యాల నియోజకవర్గంలో ముస్లిములు ఎక్కువమంది ఓటు చేశారు.

ఓటు చేయటానికి వచ్చిన ఇద్దరు వృద్ధ రాండ్రు ఎండ దెబ్బకు తట్టుకోలేక స్పృహ కోల్పోయారు. అయినా తరువాత వారు ఓటు చేశారు. వడివాడం వచ్చిన ఒక మహిళ కూడా వచ్చి ఓటు చేసింది.

కర్నూలులో దొంగ ఓట్లు పోలింగ్

కర్నూలు, మార్చి 6— తప్పు కోర్కెలు తీర్చనందున కర్నూలు పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో ప్రజలు పోలింగ్ బహిష్కరించారు.

పెద్ద ఎత్తున దొంగ ఓట్లు పోల్ చేయించినప్పటికి ఎన్నికల కోసం ధనం ఎవరూ బట్టి పెట్టలేదు. అభ్యర్థులు ఎవరూ ఓట్లు కొనలేదు, ఓట్లు కొనడానికి భయపడ్డారు.

గుర గ్రహం వైపుగా "వయనీర్-10" సక్రమంగాప్రయాణం

కేప్‌కెనెడీ, మార్చి 6— కడచిన గురువారంనాడు అమెరికా గురుగ్రహం వైపుగా ప్రయోగించిన "వయనీర్-10" రోదసీ నౌక సక్రమంగా ప్రయాణిస్తున్నదని అధికార ప్రకటన వెలువడింది.

"వయనీర్-10" 22 మాసాలకు గురుగ్రహం చేరుకుంటుంది.



రాజధానిలోని అసిఫ్‌నగర్ నియోజకవర్గం పాతపుర్లేపల్లి ప్రాంతంలో ఒక స్కూల్‌లో ఏర్పాటుచేయబడిన పోలింగ్‌బూత్ దగ్గర ఆదివారంనాడు అప్పుడు, దూడను పూజచేసి కాంగ్రెసు అభ్యర్థి ఏజెంట్లు నిలబెట్టిన దృశ్యం

మంత్రి సిద్ధారెడ్డి, అల్లూరి బాపినీడు నారపరెడ్డిగార్లకు సంజాయిషీ నోటీసులు

కాంగ్రెసు పార్టీని "క్షాళన" చేసే లక్ష్యంతో రాష్ట్ర అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు ఇస్మాయిల్ చర్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 6—

రాష్ట్ర శాసన సభకు జరిగే ఎన్నికల పరీక్ష ఇంకా పూర్తి కాకముందే, సంస్థను "ప్రయోజనవంతంగాను, పరిశుద్ధంగాను వుంచే దృష్ట్యా" ఒక మాజీ మంత్రి, ఒక తెలంగాణా అగ్రనాయకుని కుడిభుజమని తగిన వ్యక్తిరో సహా తిరుగుబాటుదారులుగా నిర్ధారించబడిన పలువురిని బహిష్కరించడానికి పి. సి. సి అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ లిస్టును తయారుచేస్తున్నారు.

ఈ "క్షాళన కార్యక్రమంలో" ఎవరిపై చర్యలు తీసుకోవాలో లిస్టును పూర్తిచేయడానికి అధ్యక్షుడు ఇస్మాయిల్, ఎ. ఐ. సి. సి. పరిశీలకుడు మజీద్ అహమద్ నేటి రాత్రి సమావేశమవుతున్నట్లు తెలుస్తున్నది.

ఇరిగేషన్ మంత్రి శ్రీ సిద్ధారెడ్డికి సంజాయిషీ నోటీసు పంపగ రవి తెలుస్తున్నది.

శ్రీ సిద్ధారెడ్డి తన స్వంత జిల్లాలో అధికార కాంగ్రెసు అభ్యర్థికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని ఆరోపణ.

మెదక్ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పి. నరసింహారెడ్డి, జిల్లా సహకార బ్యాంకి భవనాలను తిరుగుబాటుదార్ల కార్యాలయానికి ఉపయోగించారని కూడా ఆరోపణ.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డికి అత్యంత సన్నిహితుడైన శాసనమండలి సభ్యుడు శ్రీ ఎస్. వెంకట రామారెడ్డి తెలంగాణాలోని కొన్ని నియోజకవర్గాలలో అధికార కాంగ్రెసు అభ్యర్థులను ఓడించడానికి కొందరు కార్యకర్తలతో కుట్రలను నిర్వహిస్తున్నారని కూడా ఆరోపణ.

పార్టీకి నష్టకరమైన వర్గాలు "ఆంధ్రజ్యోతి" ప్రతినిధితో మాట్లాడుతూ, ఎన్నికలలో విద్రోహక చర్యలకంటె ఈ స్వార్థపరులు అధికారంలోకి రాకుండా చేయడానికే బహిష్కరణలు జరుగుతున్నట్టు తెలియజేశాయి.

"విద్రోహక చర్యలకు దిగినవారు చేయగలిగినదంతా చేశారని తెలుపు. వారిచేతకు సంబంధించిన లిస్టు అంతా మాదగ్గరే వుంది" అని కూడా ఆ వర్గాలు తెలియజేశాయి.

ఎ. ఐ. సి. సి. పరిశీలకుడు మజీద్ అహమద్ లిస్టును ఆంగీకరించినట్లు తెలుస్తున్నది.

వివిధ నియోజకవర్గాలలో పర్యటించిన అనంతరం ఎ. ఐ. సి. సి. పరిశీలకుడు స్వయంగా విద్రోహక చర్యలను గమనించాడు.

పార్టీనుంచి బహిష్కరించడం అన్నది "కేవలం పార్టీ క్రమశిక్షణకు సంబంధించినది" కనుక లిస్టును ముఖ్యమంత్రి అమోదానికి అవసరమైన అవసరం లేదని తెలుస్తున్నది.

ఒంగోలు జిల్లాలో పార్టీకి వ్యతిరేకమైన పనులు చేయడానికి కారణాలు చెప్పవలసినంగా సంజాయిషీ కోరుతూ శ్రీ నరసింహారెడ్డికి టెలిగ్రాం పంపినట్లు తెలుస్తున్నది.

ఎర్రపాడు గోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ అల్లూరి బాపినీడు, మాజీ శాసనసభ్యుడు శ్రీ గొకరాజు రంగరాజు (తిరువతి దేవస్థానం చైర్మన్) లకు కూడా సంజాయిషీ నోటీసులు పంపినట్లు తెలుస్తున్నది.

(మిగతా 3 వ పేజీలో)

పోలింగ్ బహిష్కరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6—మెదక్ నియోజకవర్గంలోని ఏడులాబాద్ గ్రామంలో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకోకుండా ఎన్నికలను బహిష్కరించారు.

తమ గ్రామానికి ఇంతవరకు విద్యుత్ సౌకర్యం లభించనందుకు నిరసనగా ఈ బహిష్కరణ జరిగినట్టు తెలుస్తున్నది.

మెదక్ నియోజకవర్గం హైదరాబాద్ జిల్లాలో ఉన్నది.

నల్గొండజిల్లాలో పోలీసు కాల్పులు: ఇద్దరి మృతి

తమపై దౌర్జన్యానికి తలపడగా ఈ చర్యకు దిగవలసి వచ్చిందని అధికారుల ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 6—

నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలో ఎన్నికల సందర్భంగా కమ్యూనిస్టు కార్యకర్తలు పోలీసులపై దౌర్జన్యానికి తలపడారన్న కారణంతో నిన్న సాయంత్రం పోలీసులు కాల్పులు జరుపగా ఇద్దరు చనిపోయినట్టు గత అర్ధరాత్రి ఇక్కడికి అందిన అధికార సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఎన్నికల సందర్భంగా, రాష్ట్రంలో నిన్న రెండు ప్రాంతాలలో కాల్పులు జరిగాయి. ఒకటి చినగంకాలోను, రెండవది మునుగోడు నియోజకవర్గంలోను.

మునుగోడునియోజకవర్గంలో కాంగ్రెసు, కమ్యూనిస్టు, ఇద్దరు ఇండిపెండెంట్ల మధ్య చతుర్ముఖ పోటీ జరుగుతున్నది. పోటీ ప్రధానంగా కాంగ్రెసు, కమ్యూనిస్టు అభ్యర్థుల మధ్య జరుగుతున్నది

గుజ్జా గ్రామానికి చెందిన పోలింగ్ బూత్‌వద్ద కమ్యూనిస్టు కార్యకర్త ఒకరు ప్రచారం చేస్తుండగా, అక్కడవున్న పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ అభ్యంతరం తెలిపాడు. పోలింగ్ కేంద్రానికి వంద గజాలలో వలె ఎలాంటి ప్రచారం జరగకూడదని హెచ్చరించాడు. పోలీసు అధికారి చేసిన హెచ్చరికను కమ్యూనిస్టు కార్యకర్త లక్ష్యపెట్టక "నన్ను మందలించేందుకు నువ్వెవ్వరివి" అని పోలీసు అధికారిని ప్రశ్నించినట్లు అధికార వర్గాలకు అందిన వర్తమానంవల్ల తెలుస్తున్నది.

ఆగ్రామానికి సమీపంలోవున్న మంగోడు మున్సిగూడెంనుంచి 200 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు వచ్చి పోలీసు దళాన్ని చుట్టుముట్టారు. పోలీసు డిప్టీ రాళ్ళు విసిరారు. తరువాత పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరేమి లాఠీతో కొట్టగా, అతను క్రిందపడి పోయాడు. అతనికి సహాయపడిన ఒక పోలీసు కానిస్టేబుల్‌ను కూడా కార్యకర్తలు కొట్టారు. ఏ

(మిగతా 3 వ పేజీలో)



హైదరాబాదు బంజారా హిల్సులో ఓటు చేస్తున్న లంబాడి స్త్రీ. మరొక చోట పిల్లను చంకలో ఎత్తుకుని ఓటు చేస్తున్న వనిత

బుధవారం పోలింగ్‌కు గట్టి పోలీసు బందోబస్తు

అయిదవ తేదీ ఘటనల దృష్ట్యా జిల్లాలకు రాష్ట్ర డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఉత్తర్వు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6— మార్చి అయిదవ తేదీన ఎన్నికల సందర్భంలో రాష్ట్రంలో రెండు ప్రాంతాలలో కాల్పులు, ఎదురు మరుదు సంఘటనలు జరిగిన దృష్ట్యా ఎనిమిదవ తేదీన జరిగే పోలింగ్‌కు కట్టుదిట్టంగా ప్రత్యేక చర్యలు తీసుకొనాలని జిల్లా పోలీసు అధికారులకు డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎం. వి నారాయణరావు ఆదేశాలు పంపారు.

కాల్పులు జరుగవలసిన అవసరం రాకుండా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు తీసుకోవలసిందని ఆదేశించారు.

ఎన్నికల సందర్భంగా ఎలు నియోజకవర్గాలనుంచి చిన్న చిన్న సంఘటనలు జరిగినట్లు రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయానికి వార్తలు అందుతున్నాయి.

వరంగల్‌జిల్లా జనగాం నియోజకవర్గంలో ఒక ఇండిపెండెంట్ అభ్యర్థిని బలవర్గనం దుకు గడ్డి మల్లయ్య, అనే ఓటరు ఇంటికి ఓట్లు పెట్టిన సంఘటన గత సాయంత్రం జరిగింది.

ఈ సందర్భంగా పోలీసులు కడారి అయ్యయ్య, రామనర్సయ్యలను అరెస్టు చేశారు.

వడెపల్లి గ్రామంలో కడారి అయ్యయ్య అనే వ్యక్తి మల్లయ్య అనే మరొక వ్యక్తి ఇంటికిపోయి ఇండిపెండెంట్ అభ్యర్థికి ఓటువేయవలసిందిగా కోరినట్టు, కాని అతను నిరాకరించినట్టు తెలుస్తున్నది.

జనగామ్‌లో మార్చి ఎనిమిదవ తేదీన పోలింగు జరుగవలసివుంది.

అనకాపల్లి నియోజకవర్గంలోని కోటూరు గ్రామంలో గత సాయంత్రం కమ్యూనిస్టు కాంగ్రెసు కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగినట్టు పోలీసు వర్తమానంవల్ల తెలుస్తున్నది.

ఘర్షణలో ఎనిమిది కాంగ్రెసు కార్యకర్తలకు స్వల్పగాయాలు తగిలినాయట.

పెద్దకూరి నియోజకవర్గంలోని ఉండి గ్రామంలో స్వతంత్రపార్టీ తరఫున ప్రచారానికి ఉపయోగించిన ఒక కారు కాంగ్రెసు అభ్యర్థి జీవుకు డీకొనగా శ్రీ లోకనాథంకు స్వల్పగాయాలు తగిలాయి. మరి అయిదుగురికి స్వల్పంగా గాయాలు తగిలాయి.

మదురై లో డి. ఎం. కె. పార్టీ తూతుకుడి నియోజకవర్గంలో దౌర్జన్యంచేసి, ఒక పార్టీ దుకాణానికి నష్టం కలిగించారన్న ఆరోపణపై ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు చెందిన పన్నెండు మందిని పోలీసులు అరెస్టు చేశారు.

1972 మార్చి 7 మంగళవారం
శ్రీ విరోధికృతు నామ సంవత్సర ఫాల్గుణ బహుళ సప్తమి
సప్తమి: రా॥ 11_39 అమావాస్య: రా॥ 9_28
వర్జ్యం: తె॥ 4_31 నుంచి 6_16 వరకు

1972 మార్చి 8 బుధవారం
శ్రీవిరోధికృతునామ సంవత్సర ఫాల్గుణ బహుళ అష్టమి
అష్టమి: రా॥ 1_53 జ్యేష్ఠ: రా॥ 11_40
వర్జ్యం: లేదు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

పాకిస్తాన్‌లో కొత్త పరిణామాలు

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య శాంతి నెలకొనాలని మనం ఎంతగా కోరుతున్నా, ఇంతలో అది సాధ్యం కాకపోవచ్చు. మన ఉపఖండంలో తిరిగి త్వరలో యుద్ధం చెలరేగవచ్చు కూడా.

పాక్ సాయుధ దళాధిపతుల మధ్య లోలోపల కొనసాగిన స్పర్ధలలో జనరల్ గుల్‌హసన్, ఎయిర్‌మార్షల్ రహీంఖాన్ వర్గం వోడిపోయింది; జనరల్ టిక్కాఖాన్, ఎయిర్‌మార్షల్ జాఫర్‌చౌధురి వర్గం గెలిచింది. ఈ మొదటి వర్గం గత డిసెంబరులో యాహ్యాఖాన్ స్థానంలో భుట్టోను ప్రెసిడెంట్‌గా చేసింది; దీన్ని మొన్న త్రోసిపుచ్చి, రెండవ వర్గం భుట్టోను తమ చేతి కీలుబొమ్మగా చేసుకుంది.

ఇదివరలోవలె ఇప్పుడు కూడా ఏదో ఒక మిలిటరీవర్గం చేతిలో భుట్టో కీలుబొమ్మ మాత్రమే. అయితే, టిక్కాఖాన్—చౌధురి వర్గంతో పోల్చినప్పుడు హసన్-రహీంఖాన్ వర్గం కొంత మెరుగు. ఇండియాపట్ల దానికైనా క్రోధవిద్వేషాలు లేకపోలేదు గాని, రెండవ వర్గానికున్నంత విపరీతంగా కాదు.

నెపోలియన్ అడుగుజాడలలో నడవడానికి ప్రయత్నిస్తున్నవారిని ఏరివేయడానికే తాను సాయుధ దళాధిపతులను మార్చినట్టు భుట్టో చెప్పవచ్చు. కాని, అది ప్రగల్భం మాత్రమే. అది ఏ ప్రధాన నిర్ణయమైనా, దాన్ని చేస్తున్నది అతడు కాదు, ఏదో ఒక పాక్ మిలిటరీ వర్గం మాత్రమే

బంగ్లాదేశ్‌వలె బెలూచిస్తాన్, సరిహద్దు రాష్ట్రం పాకిస్తాన్‌నుంచి చీలిపోగల ప్రమాద సూచనలు కానరావడం టిక్కాఖాన్ - చౌధురి వర్గం గెలుపుకు తోడ్పడి వుండవచ్చు. బెలూచిస్తాన్‌లో కొన్నేళ్ళక్రితం చెలరేగిన ప్రజాందోళనను టిక్కాఖాన్ క్రూరంగా, రాక్షసంగా అణచివేశాడు. అప్పటిలో అతడికి "బెలూచిస్తాన్ బుచర్" అనే పేరు వచ్చింది. బంగ్లాదేశ్‌లో కూడా టిక్కాఖాన్ ఇంతకు తక్కువ కసాయితనాన్ని చూపించలేదు. అక్కడి ఊచకోతను అతడే మొదలుపెట్టాడు; దాన్ని అతడే చాలావరకు కొనసాగించాడు.

ఇట్టి టిక్కాఖాన్ పాక్ సర్వసేనాని పదవికి వచ్చినంతనే ఇండియా, పాకిస్తాన్‌లమధ్య శాంతి నెలకొనగల సావకాశాలు పూర్తిగా తగ్గిపోయినట్టే అనుకోవచ్చు. ఇంతేకాక, పాకిస్తాన్‌కు సైనిక వియంత్రృత్వం పీడ ఇంతలో తొలగబోదని కూడా అనుకోవచ్చు. తనకు అడ్డుగా నిలవడానికి భుట్టో సాహసిస్తే, అతడిని టిక్కాఖాన్ ఒక్క తాపుతన్ని పదద్రోయగలడని కూడా అనుకోవచ్చు

పీకింగ్‌లో తమమధ్య జరిగిన చర్చల తర్వాత నిక్సన్-చౌలు చేసిన సంయుక్త ప్రకటనలో ఇండియా, పాకిస్తాన్‌ల ప్రసక్తి మన రెండు దేశాలమధ్య శాంతిసాధన సమస్యను అనవసరంగా క్లిష్టతరం చేసింది. ఇప్పుడు టిక్కా—చౌధురి వర్గం పైకి రావడంతో ఆ సమస్య మరింత జటిలమైంది.

అయినా, శాంతిసాధనకే మనం ప్రయత్నించాలి. అది సాధ్యంకాకపోవచ్చునన్న అంచనాపై మన దేశ రక్షణ విషయమై అప్రమత్తంగా వుండాలి.

బంగ్లాదేశ్ చేయి జారిపోయినందున ఆ నష్టాన్ని కాశ్మీర్‌ను కైవసం చేసుకొనడం ద్వారా భర్తీ చేసుకొనడానికి పాకిస్తాన్ పరిపాలకులు గట్టి ప్రయత్నం చేయవచ్చు. ఈ ప్రయత్నంలో చైనాతోపాటు అమెరికా కూడా తమకు తోడ్పడవచ్చునని వారు ఆశించవచ్చు. అందువల్ల వచ్చే కొద్దినెలలు మనకు ఎంతగానో ప్రమాదభరితమైనట్టివి. జాగరూకతతో, సమైక్యంగా వ్యవహరించకపోతే, ఈ ప్రమాదాన్ని మనం ఎదుర్కొనలేము. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల సందర్భంలో తలఎత్తిన మత విభేదాలను, ఇతర విభేదాలను వీలైనంత త్వరలో మనం పూర్తిగా మరచిపోయి, తిరిగి ఒక్కమాటపై నిలవాలి, ఒక్కతాడిపై నడవాలి.

నేడే అస్సాంలో మొదటి ఘట్టం, బీహార్‌లో రెండవదశ ఎన్నికలు

మేఘాలయలో గురువారంనాడు పోలింగ్

షిల్లాంగ్, మార్చి 6—

రేపు అస్సాంలో అయిదవ జనరల్ ఎన్నికలకు పోలింగ్ జరుగుతుంది. అందువల్ల రాష్ట్రంలో మొదటిఘట్టం ప్రచారం ముగిసి ప్రశాంతంగా వుంది. బీహార్‌లో రెండవఘట్టం కూడా రేపే ప్రారంభమవుతుంది.

రాష్ట్రంలోగల మొత్తం 62 లక్షలమంది ఓటర్లలో రేపు 34 లక్షలమందికి పైగా తమ ఓటింగ్ హక్కు వినియోగించుకొంటారు.

రేపు జరిగే పోలింగ్‌కు మొత్తంమీద 4944 బూత్‌లను నెలకొల్పుతారు.

ఎన్నికలు ప్రశాంతంగా గడచిపోవడానికి అన్ని నియోజకవర్గాలలో ఎప్పట్లు పూర్తి అయినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం తెలియజేసింది.

రాష్ట్రంనుంచి పోటీచేస్తున్న మొత్తం 477 మంది అభ్యర్థులలో రేపు జరిగే పోలింగ్‌వల్ల 290 మంది భవిష్యత్తు నిర్ణయమవుతుంది, మిగిలిన అభ్యర్థులనియోజకవర్గాలలో పోలింగ్ శనివారంనాడు జరుగుతుంది.

రేపు జరిగే పోలింగ్‌లో 68 సీట్లకు కాంగ్రెసుపార్టీ పోటీచేస్తున్నది. కమ్యూనిస్టు పార్టీ 21 సీటు, పోషస్టు పార్టీ 20, జనసంఘం 3, స్వతంత్ర ఒక సీటుకు పోటీ చేస్తున్నది. అంతేకాకుండా 135 మంది ఇండిపెండెంట్స్ కూడా పోటీచేస్తున్నారు.

రేపు పోలింగ్ జరిగే 68 సీట్లలో తొమ్మిదిమంది ముఖాముఖి పోటీచేస్తున్నారు, 15 ముక్కోణపు పోటీలుకూడా వున్నాయి.

తూర్పు గౌహతి సీటుకు 12 మంది పోటీచేస్తున్నారు. ఇంతమంది మొత్తం రాష్ట్రంలో మరెక్కడా పోటీచేయడంలేదు.

రేపు జరిగే పోలింగ్‌లో ఇద్దరు మంత్రుల నియోజకవర్గాలుకూడా వున్నాయి.

బీహార్‌లో ద్వితీయఘట్టం

పాట్నా, మార్చి 6— బీహార్ ఎన్నికలలో రేపు ద్వితీయ ఘట్టం ప్రారంభమవుతుంది. మొత్తం 80 సీట్లకు పోలింగ్‌జరుగుతుంది. 85 లక్షలమంది ఓటర్లు పాల్గొంటారు.

నిన్న జరిగిన మొదటి ఘట్టంలో 86 సీట్లకు పోలింగ్ జరిగింది.

రాష్ట్ర శాసనసభలో మొత్తం 318 స్థానాలు వున్నాయి.

రేపు జరిగే పోలింగ్‌లో 527 మంది అభ్యర్థుల భవిష్యత్తు నిర్ణయమవుతుంది.

కాంగ్రెసు 66, పాత కాంగ్రెసు 71, సోషలిస్టు పార్టీ 66, జనసంఘం 70, స్వతంత్ర 10, కమ్యూనిస్టు పార్టీ 14, మార్క్సిస్టులు 10, ఇండిపెండెంట్స్ 220 మంది పోటీ చేస్తున్నారు.

నిన్న పోలింగ్ సందర్భంగా జరిగిన కొట్టాటలలో ఒకరు మరణించగా రేపు జరిగేపోలింగ్‌కు ప్రభుత్వం భద్రతాఏర్పాట్లు పెద్దఎత్తున చేస్తున్నది.

మొత్తంమీద 80 వేలమంది రాష్ట్ర పోలీసులు, కేంద్ర రిజర్వు పోలీసులు, సరిహద్దు భద్రతాదళం సైనికులను నియోగించారు.

92.2 శాతం ఓట్లు పోలైన గ్రామం

బెంగుళూరు, మార్చి 6— నిన్న బైహార్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో రాష్ట్రంలో 92.2 శాతం ఓట్లు గరిష్ఠస్థాయిలో పోలయిన హనకతుడ్లిగి నియోజకవర్గంలోని అమ్మనహెరి గ్రామానికి దక్కింది.

బెల్గాం జిల్లాలో నికిటూరు నియోజకవర్గంలోని ఐదన్ కేరి గ్రామంలో 90 శాతం ఓట్లు పోలైనాయి.

సిలోన్-పాకిస్తాన్ విమానయాన ఒప్పందం

కొలంబో, మార్చి 6— సింహళం విమానయాన సంస్థకు, పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్‌కు మధ్య ఇటీవలి ఒప్పందం ప్రకారం, ఉభయదేశాల మధ్య వారం వారం పాగే విమాన ప్రయాణాలు పెంచాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

"పాకిస్తాన్‌తో యుద్ధ ప్రమాదం ఇంకావుంది"

ఢిల్లీ సమీపంలో జరిగిన ఎన్నికల సభలో ప్రధాని ఇందిర హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 6—

దేశ ప్రజలకు మందకొడితనం తగదని ప్రధాని శ్రీమతి ఇందిర నేడు హెచ్చరించారు. ఇండో-పాకిస్తాన్ సరిహద్దులో ఇంకా యుద్ధ ప్రమాదం కలదని కూడా అన్నారు.

ఢిల్లీ పొరిమేరలలోగల నజఫ్‌ఘర్‌లో ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తూ పాకిస్తాన్‌లో ఇటీవల పరిణామాలు రాష్ట్రాలలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడవలసిన అవసరతను ఉగ్గడిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు.

సోషలిసు సమాజ స్థాపనఅన్న కాంగ్రెసు పార్టీ లక్ష్యానికి దేశాన్ని తీసికొని పోవడానికి సుస్థిరత అన్నది చాలా అవసరమని కూడా ప్రధాని ఇందిర అన్నారు

"ప్రజలు పరిస్థితులను మెరుగుపర్చడానికి పెక్కు చర్యలు గైకొనవలసి వుంది.

"ప్రజల జీవన పరిస్థితులను మెరుగుపర్చడానికి ఇదివరకు అటువంటి చర్యలు గైకొనలేదని అనకండి. అయితే కడచిన రెండు సంవత్సరాలలో ఆ చర్యలను మరింత ఉధృతం చేశాము."

చైనా పర్యటన సందర్భంలో పీకింగ్‌లో చూ-వోతో చర్చలు జరుపుతున్న ప్రెసిడెంట్ నిక్సన్

ఎన్నికల కొట్లాటల కారణంగా బీహార్‌లో 54 మంది అరెస్టు

పాట్నా, మార్చి 6—

నిన్న పాట్నా, గయ, బెగుసరాయ్, గోరియాకోఠి ప్రాంతాలలో సంభవించిన ఎన్నికల కొట్లాటలలో, అనుమతి లేకుండా ఆయుధ ధారణల సందర్భంలో కనీసం 54 మందిని అరెస్టు చేశారు.

పాట్నా జిల్లాలో సాయుధులైన ఆనాన్ని తీసికొనివెళ్ళుతున్న సందర్భంలో మూడు జీపులను, కార్లను స్వాధీనం చేసుకున్నారు.

పాట్నా జిల్లాలో 26 మందిని, గయలో 17 మంది, బెగుసరాయ్‌లో అయిదుగురిని, గోరియాకోఠిలో ఆగ్గురిని అరెస్టు చేశారు.

గోరియాకోఠి నియోజకవర్గంలో దొమ్మీలు, దౌర్జన్యాలతో కూడిన నాలు సంఘటనలు జరిగాయి. ఈ నియోజకవర్గంనుంచి మాజీ ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా పోటీచేశారు. ఆయనతో పాత కాంగ్రెస్ అభ్యర్థి, మాజీమంత్రి శ్రీ కృష్ణకాంత్‌సింగ్ పోటీచేశారు.

ఈ సంఘటనల సందర్భంలో పోలీసులు నాలు కేసులను నమోదుచేశారు.

తన నియోజకవర్గంలో పెద్ద ఎత్తున దౌర్జన్యాలు జరిగినట్టు తెల్పుతూ శ్రీ మహామాయ ఎసాద్ సిన్హా గవర్నరుకు ఒక టెలిగ్రాము పంపారు.

సుమారి బూత్‌పై తనపై దౌర్జన్యం జరపడానికి ప్రయత్నించగా తాను కొద్దిగాయాలను తప్పించుకొనవలిగినట్టు శ్రీ సిన్హా తెలియచేశారు.

కార్యకర్తలకు, ఓటర్లకు భద్రతలేకుండా పోయిందని, వారిలో పెక్కుమంది దౌర్జన్యాలకు గురైనారని ఆయన చెప్పారు.

తన నియోజకవర్గంలోని అన్ని బూత్‌లలో తిరిగి పోలింగ్ జరపాలని ఆయన కోరారు.

గోరియాకోఠి నియోజకవర్గంలోని ఒక చోటనుంచి మాత్రమే మధ్యాహ్నం ఒంటి గంటలోగా ఎన్నికల సంక్షుణ్ణ జరిగినట్టు తమకు వర్తమానం అందినట్టు పాట్నా అధికారులు తెలియజేశారు.

బొంబాయిలో సంఘర్షణలు

బొంబాయి మార్చి 6— నిన్న బొంబాయిలోని వేర్వేరు వార్డు ప్రాంతాలలో జరిగిన అయిదు ఎన్నికల సంఘర్షణలలో ఇరవైమందికి పైగా గాయపడినట్టు, వారిలో కాంగ్రెసు, శివసేన కార్యకర్తలు హెచ్చుగా వున్నట్టు పోలీసులు తెలియచేశారు.

గాయపడినవారిలో కొందరికి ఆసుపత్రిలో చికిత్సచేసి ఎటువేసినట్టు పోలీసులు చెప్పారు.

విరోధివర్గ కాంగ్రెసు ఊరేగింపుపై శివసేన వలంటీరు రాళ్ళవర్షం కురిపించగా 25 మంది పాత కార్యకర్తలు తీవ్రంగా గాయపడినట్లు బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఒక ప్రకటనలో తెలియజేసింది.

తుంకూరు అల్లర్ల వివరాలు

బెంగుళూరు, మార్చి 6— నిన్న ఇక్కడికి సుమారు అరవై కిలోమీటర్ల దూరంలో వున్న తుంకూరులో ఇద్దరు విన్న అభ్యర్థుల అభిమానులమధ్య జరిగిన కొట్టాటలో రాళ్ళు రువ్విన కారణంగా ఒక పోలీసు కానిస్టేబుల్‌తో సహా ముగ్గురు గాయపడారు

కొందరు దుండగులు రెండు కాంగ్రెసు ఎండిళ్ళను, ఒక పాంపాలను తగులబెట్టినట్టు పోలీసులు చెప్పారు.

అదనపు పోలీసు బలాన్ని ఉపయోగించి పరిస్థితి అదుపులోకి వచ్చినట్టు వారు తెలిపారు.

ఈ అల్లర్లు సంబంధంలో 20 మందిని అరెస్టు చేశారు.

అయితే తుంకూరు నియోజకవర్గంలో రాత్రంతా గొడవలు జరుగుతూ పోలీసులు కాల్పులు జరిపినట్టు వార్తలు వచ్చాయి.

దేశంలో 71 ఎన్నికల సమాచార కేంద్రాలు

తంతి-తపాలాశాఖచే ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 6— అసెంబ్లీ ఎన్నికల పరిణామాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు అప్పటికప్పుడు తెలియజేసేందుకు తంతి-తపాలాశాఖ ఆదేశంమొత్తం మీద 71 సమాచార కేంద్రాలను నెలకొల్పుతుంది.

ప్రత్యేక టెలిఫోను సంబంధద్వారా సమాచారం తెలియజేస్తారు. ఎప్పటికప్పుడు రాష్ట్రాలవారిగా పార్టీల బలాబలాలు తెలుస్తాయి. అంతేకాకుండా ముఖ్యమైన నియోజకవర్గాల పూర్తి సమాచారం తెలుస్తున్నది.

ఢిల్లీలో రెండు కేంద్రాలకు సుమారు 5 వేలమంది ఉద్యోగులను తంతి తపాలా శాఖ ఎంపికచేస్తుంది.

హైదరాబాద్‌లో వింతశిశువు జననం

హైదరాబాద్, మార్చి 6— కళ్ళకు, చేతులకు అసలు వ్రేళ్ళు కలిగిన ఒక వింత బాలుడు 18 సంవత్సరాల యువతికి ఇక్కడ జన్మించాడు. సాధారణంగా ఆ బాలుడికి వున్న 24 వ్రేళ్ళు చుడుకుగా పనిచేస్తున్నాయి రెండున్నర కిలోగ్రాములు బరువు తక్కువ పరిస్థితి. ఆరోగ్యంతో వున్న ఈ బాలుడు గత శుక్రవారం నాడు జన్మించాడు.

అయితే సాంకేతికంగా ఎదురయ్యే సమస్యలకు భయపడి, ఇక్కడి ప్రైవేటు నర్సింగ్ హోంలో ఈ శిశువును కన్న అయువతి, బాలుని నర్సింగ్ హోం సంరక్షణలో వదిలి వెళ్ళిపోయింది

లోకం తీరు

"ఆ వేలి మీద మచ్చ దేముంది గురూ. అయిదు రోజులలో పోతుంది. కాని సువ్వు ఓటేసి నాయన గెలిస్తే మాత్రం అయిదేళ్ల వదలడు!"

నన్నయగారికి సాహిత్య బహుమతి

అయ్యయ్యా! ఇన్నాళ్ళకు. ఇన్నేళ్ళకు నన్నయభట్టుగారికి సాహిత్య పరిషత్తు బహుమానం వచ్చింది. తొలిరోజులో ఈబహుమతి అనేకమంది వర్ధమాన మహావీరులకు లభించింది. తర్వాత కొందరు పాతకాలం వారు ఎవరైనా సాహిత్యసేవ చేసినట్టు దాఖలాలు వుంటే వాళ్ళకూ బహుమతులు ఇవ్వవచ్చునని పరిషత్తు నిర్ణయించింది

నన్నయగారు కొంత సాహిత్యసేవ చేసినట్టు కొందరికి రీలగా జ్ఞాపకం వచ్చింది. నన్నయా కోన్ హై అన్నాడు ఒక బొత్తరాహిక కార్యదర్శిగారు తెలుగు కవితకు ఆయన ఆద్యుడనీ ఆయన తెలుగువాళ్ళకు కవితా రక్ష భిక్షపెట్టారనీ ఒక తెలుగాయన ఆయనకు చెప్పాడు.

మరో తెలుగాయన ఆ పాయంకాలం బొత్తరాహిక కార్యదర్శిగారిని కలుసుకుని మొదటి తెలుగాయన మాటలు నమ్మవద్దనీ, నన్నయకంటె నన్నెచోడుడు ముందువాడనీ, పీయారిటీ పద్ధతి మీద అయితే నన్నెచోడుడుగారికి సాహిత్య పరిషత్తు బహుమతి ఇవ్వాలని వాదించాడు.

ఈ వార్త ఎలాగో వార్తా పత్రికలకు పొక్కింది. నన్నయ్యగారు గొప్పవాడా, నన్నెచోడుడా, ఎవరుముందు? అని పండితులంతా బహువైన వ్యాసాలు రాశారు. కొన్ని పత్రికలు సంపాదకీయాలు రాశాయి. కొందరు సపోజిషన్లు తీసుకువచ్చారు. వీళ్ళిద్దరు కాదు, తిక్కనగారి కివ్వడం మంచిదని మరొక కొత్తగొంతుక వినిపించింది, సరే ఎవరికి అవార్డు ఇవ్వాలో వోట్లు తీసుకుంటే నన్నయగారికి ఎక్కువ వోట్లు వచ్చాయి. "నన్నయ జిందాబాద్" అని వినబడ్డాయి కొందరుఉత్సాహవంతులు ఒక ఊరేగింపు తీశారు. "నన్నయ డౌన్ డౌన్, తిక్కన అప్‌అప్" అని మరి కొందరు మరో ఊరేగింపు ప్రారంభించారు.

తర్వీచేడీ నన్నయ్యగారి ఎడిషన్ కనుక్కుని స్వర్గంలో ప్రశాంతంగా వున్న నన్నయ భట్టుగారికి ఒక రిజిస్టర్డ్ ఉత్తరం పంపించాడు. నన్నయగారు బహుమతి ప్రదానోత్సవానికి వెళ్ళడానికి మొదట సుముఖంగా లేరు. అయితే, నారాయణభట్టుగారూ తదితరులూ బలవంతం చేశారు. "బహుమతి పుచ్చుకున్నక రాజమహేంద్రవరం చూసి రావచ్చు. తరువాతాయిందకండి" అన్నారు.

నన్నయ్యగారు బహుమతి ప్రదానోత్సవ సభకు వచ్చేటప్పటికి హాలంతా కిటకిటలాడుతున్నది. నేను పలానా అని చెప్పుకోవడానికి ఆయన బిడియపడ్డారు. ఆయన వదనంలో ఇదాళ ఏ రసయితి మోహంలో కనిపించని వర్చస్సుచూసి "స్వామీ మీ రెవరు" అని ఒక కార్యకర్త ప్రశ్నించారు.

"మీ కోపం తెలుగు భారతాన్ని ప్రారంభించినవాణ్ణి, కావట దీనకగా వున్న తెలుగు

చెవిలో జోరీగ

నకు ఒక స్వరూపమిచ్చి కావ్యరచన చేసినవాణ్ణి, నన్నపార్యుణ్ణి" అన్నాడు స్వామి.

ఈ వివరం సెలుగురికి గుప్పున ఒక్కసారి తెలియగానే సభలో కలకలం ప్రారంభమయింది.

"అవిరళ జనహోమ తత్పరుడు, ఋషి. ఏమి కాంతి ఆయన వదనంలో" అని కొందరన్నారు.

"ప్యూడల్ వ్యవస్థకు ప్రతినిధి ఈయన. రాజరాజనరేంద్రుడి కొమ్ము కాసి విరంకుశ రాజరికానికి దోహదం చేసిన కవి" అని కొందరన్నారు. సాహిత్య పరిషత్తు అధ్యక్షులను నన్నయగారికి పరిచయం చేశారు. భట్టారకులు చేయెత్తి దీవించారు.

"పొరపాటు. రెండు చేతులూ ఎత్తి నమస్కరించండి, ఆయన వోటు వేయకపోతే మీకీ అవార్డు వచ్చేదికాదు." అని పక్కనే వున్న అధ్యక్షుల వారి వందిమాగధులు ఎవరో అన్నారు.

తర్వాత వేదికమీద పెద్దలంతా ఆసీనులైనారు. నవలకు బహుమతి పొందిన నవలామణీ, కథక సార్వభౌముడు, విమర్శనా చక్రవర్తి అంతా అధ్యక్షులవారికి నమస్కరించారు. అయితే, నన్నయ్యగారు కాస్త దూరంగా కూర్చున్నారు.

సభ ప్రారంభమయింది. పరిషత్తు సంయుక్త కార్యదర్శి ఉపన్యాసం ఒకగంట సాగింది. రచయితలు వాళ్ళ రచనలు - ఈ విషయం గురించి ఏమీ ప్రస్తావించకుండా సంయుక్త కార్యదర్శి జాగ్రత్తపడ్డారు. అయన ఉపన్యాసం అంతా అధ్యక్షులవారి సాహిత్య సేవా సంస్తుతితోనే నిండిపోయింది.

రచయితలకు బహుమతులు ఇవ్వడానికి ముందు "అదుగో కవిత - కొన్ని కాయగూరలు - తుప్పర సంబంధము - ఒక పరిశీలన" అనే విమర్శ పుస్తకం ఆవిష్కరణ జరిగింది.

"ఓహో, రాజులూ, చక్రవర్తులు పోయినా ఈ దేశంలో ఇంకా అప్పటి అలవాట్లు పోయినట్లులేదు. మేము రాజరాజనరేంద్రుణ్ణి పొగిడితే వీళ్ళు పరిషత్తు అధ్యక్షుణ్ణి పొగిడుతున్నారు" అనుకున్నారు నన్నయ్యగారు.

అధ్యక్షులవారు తమఉపన్యాసంలో "ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రాధాన్యం" గురించి మాట్లాడారు. "అయ్యా ఇక్కడ మాట్లాడవలసింది సాహిత్యం గురించి" అని అయన అంతరంగిక కార్యదర్శి వెనుకనుంచి జ్ఞాపకం చేశారు. అప్పుడు అధ్యక్షులవారు ఆ ఉపన్యాసాన్ని జేబులో పెట్టి "నేటి సాహిత్యము, కొన్ని మౌలిక సమస్యలూ" అనే శీర్షిక వున్న కాగితాలకట్ట బయటకు తీశారు.

బహుమతి ప్రదాన కార్యక్రమం వచ్చేసరికి రాత్రి పదకొండయింది. నన్నయభట్టుగారి పేరు పిలిచేటప్పటికి ఆయన రాలేదు. వేదికమీద ఒక కుర్చీ ఖాళీగా కనిపించింది. "ఇందాక ఆయన వేదిక దిగి బయటకు వెళ్ళారు. మళ్ళీరానట్లుంది" అన్నాడు ఎవరో. అసలు వచ్చినాయన నన్నయగా రనడానికి దాఖలా ఏమిటి అని కొందరు ప్రశ్నించారు.

మళ్ళీ "నన్నయా జిందాబాద్" అని "తిక్కన జిందాబాద్" అనే వినాదాలు వినిపించాయి

—గో(పా)ల చక్రవర్తి

"తూర్పు ఆసియాలో అమెరికా విధానం మారబోదు"

ఫిలిప్పీన్స్‌కు అమెరికా హామీ

మనీలా, మార్చి 6— ప్రెసిడెంట్ నిక్సన్ చైనా పర్యటనవల్ల అమెరికా విధానంలో మార్పు వుండదని అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి మార్షల్ గ్రీన్ ఫిలిప్పీన్స్ ప్రభుత్వానికి హామీ ఇచ్చారు. ఫిలిప్పీన్స్‌నుంచి వెడుతున్న సందర్భంగా ఆయన ఈ హామీ ఇచ్చారు.

ఆయన ఫ్లైగాన్‌కు వెళుతూ ప్రెసిడెంట్ నిక్సన్ చెప్పిన మాటలను ఉదంకించారు.

జపాన్, తైవాన్, దక్షిణకొరియా, ఫిలిప్పీన్స్‌లో అమెరికా పదుర్చుకున్న ద్వైపాక్షిక ఒప్పందాలు "ప్రాంతం సుస్థిరతకు ఎనుగుడ"గా వుండాయని ఆయన అన్నారు.

చైనాతో ఎట్టి రహస్య సందులు కుదుర్చుకొనలేదని ఆయన చెప్పాడు.

మిజో తిరుగుబాటుదార్లపై బర్మా సైన్యం చర్య

రంగూన్, మార్చి 6— బర్మా సేనలు కడచిన వారంలో 300 మంది మిజో తిరుగుబాటుదారులను సరిహద్దుల మీదుగా ఇండియాకు తరిమికొట్టేందుకు చర్యలు తీసుకున్నదని అధికార ప్రకటన నిన్న వెలువడింది.

ఫిబ్రవరి రెండవ తేదీన బర్మా రెజిమెంటు తిరుగుబాటుదార్లపై చర్యలు తీసుకున్నది. సరిహద్దులోని లుచాన్‌గ్వా అనే గ్రామం సమీపాన కొంతమంది మిజో తిరుగుబాటుదార్లతో జరిగిన ఘర్షణలో సైన్యం తిరుగుబాటుదార్లను కాల్చి చంపింది. కొన్ని ఆయుధాలు, పెద్దఎత్తున మందుగుండు సామగ్రి పట్టుబడ్డాయి

సాదత్ సూడాన్ పర్యటనరద్దు

కయిరో, మార్చి 6— ఈజిప్టు అధ్యక్షుడు సాదత్ తన సూడాన్ పర్యటన వాయిదా వేసుకున్నారు. ఈ వారం ఆయన సౌదీఅరేబియా, కువైట్‌లకు మాత్రమే వెళ్ళుతారని అధికారికంగా తెలియవచ్చింది.

లెబనాన్, సిరియాలపై ఇజ్రాయెల్ దాడుల దృష్ట్యా ఇజ్రాయెల్‌ను సంయుక్తంగా ఎదుర్కొనేందుకు అరబ్ దేశాల మద్దతుకోసం సాదత్ ఈ యాత్ర తలపెట్టారు.

"ద్రవ్యవ్యవస్థల మార్పులవల్ల పర్యవసాన దేశాలకు లాభం"

ఆర్థిక కమిషన్ సర్వే వెల్లడి

బాంకాక్, మార్చి 6— అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థలో వచ్చిన మార్పులు పరోక్షమైన ఆసియా దేశాలకు లాభదాయకమవుతాయి. "ఆసియా, తూర్పు ఆసియా ఆర్థిక సంపుటం" ప్రకటించిన సర్వేలో వుంది.

కరెన్సీలలో ఇటీవల వచ్చిన మార్పులు అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థ సంస్కరణకు తలపెట్టిన ముఖ్యమైన చర్యలని అందులో పేర్కొన్నారు.

రైల్వే రక్షకదళం పోలీసు కాల్పులలో ఒకని మరణం

వ్యాగనును లూటీ చేయడానికి దుండగుల విఫలయత్నం

మద్రాసు, మార్చి 6— ఇక్కడికి సమీపంలో వ్యాగన్ పాడివద్ద రైల్వే రక్షక దళానికి చెందిన పోలీసు జరిపిన కాల్పులు పరిణామంగా ఒక వ్యక్తి మరణించాడు.

నడుస్తున్న గూడ్సురైలులోని వ్యాగనును లూటీ చేయడానికి ప్రయత్నిస్తున్న అనుమానం రైల్వే రక్షక పోలీసు హెచ్చరించారని, కాని వారు కత్తితో అతనిని ఎదిరించారని, ఆత్మరక్షణార్థం జరిపిన కాల్పులలో ఒకడు చనిపోయాడని, మిగిలినవారు తప్పించుకొని పారిపోయారని పోలీసు సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

మలక్కా జలసంధిపట్ల రష్యా వాదనకు ఇండోనేసియా ఖండన

జకార్తా, మార్చి 6— మలక్కా జలసంధి అంతర్జాతీయ జలమార్గం కావించాలన్న సోవియెట్ యూనియన్ వైఖరి తాము ఏకీభవించడమని ఇండోనేసియా విదేశాంగ మంత్రి ఆదమ్ మాలిక్ నిన్న స్పష్టంచేశారు.

మలక్కా జలసంధి ఇండోనేసియా, మలేషియా, సింగపూర్‌లకు ప్రాణప్రదమైన జలసంధి అని ఆయన పేర్కొన్నారు.

బస్సుతో ఎయిర్‌ఫోర్స్ ట్రక్కు ఢీకొనగా తొమ్మిదిమంది మరణం

—ఢిల్లీ దుర్ఘటనలో 20 మందికి గాయాలు

న్యూఢిల్లీ, మార్చి 6—

నేటి ఉదయం ఢిల్లీ విమానాశ్రయం సమీపాన మెహరౌలి-గుర్గామ్ రోడ్డుమీద ఢిల్లీ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ బస్సు వైమానిక దళానికి చెందిన ఒక ట్రక్కుతో ఢీకొనగా ఒక ఏడాది శిశువు, అయిదుగురు వైమానికులతో సహా తొమ్మిందుగురు దుర్మరణం చెందినట్టు, దాదాపు ఇరవైమంది గాయపడినట్టు తెలియవచ్చింది.

మరి తొమ్మిందుగురు వైమానికులు, నలుగురు ఇతరులు ప్రమాద పరిస్థితిలో వున్నట్టు పోలీసులు తెలియజేశారు.

శిబపురోహిత్ ఎనమంచుగుడు అక్కడి కక్కడే మరణించినట్టు, మరొక వ్యక్తి ఆసుపత్రిలో చనిపోయినట్టు పోలీసులు ప్రకటించారు.

బస్సు డ్రైవర్ ప్రమాదస్థితిలో వున్నాడు.

ప్యాసింజర్ బస్సు గుర్గామ్ వెడుతూ ఢిల్లీ విమానాశ్రయాన్ని సమీపించగానే రెండు ఎయిర్ ఫోర్స్ ట్రక్కులు ఎదురుగా వచ్చినట్టు పోలీసులు చెప్పారు.

అందులో ఒక ఎయిర్‌ఫోర్స్ ట్రక్కు బస్సును దాటిపోగా, రెండవది బస్సుతో ఢీకొన్నట్టు, ఆ ట్రక్కు లోన్తు పడినట్టు పోలీసులు తెలియజేశారు.

ఈ దుర్ఘటనలో మరణించిన వైమానికులు వీరు: ఎ సి. విశ్వెన్, ఎం, ఆర్; ఎ.సి. రాధాకిషన్ విశ్వెన్, ఎ. సి రామచంద్రన్ టి. ఎన్., ఎ. సి. విశ్వే వి. టి, ఎ. సి. రామ్ ఎం.

గాయపడినవారిలో ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

పోరింగ్ అయిపోయిన తరువాత కడప జిల్లా ఉప్పరపాలెంవద్ద ఒక వ్యక్తితో పోడిదాడు.

అనకాపల్లి నియోజకవర్గంలో వి కొత్తూరు గ్రామంవద్ద కాంగ్రెసు, కమ్యూనిస్టు కార్యకర్తలమధ్య జరిగిన సంఘర్షణలో ఇద్దరు గాయపడ్డారు.

పూండి రైల్వేస్టేషన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన అయిదు గురిలోను శ్రీకాకుళంజిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పోటీచేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎస్. లోకనాథంనాయుడు కూడా ఉన్నాడు

ఇక్కడకు అందిన పోలీసు సమాచారం ప్రకారం విన్న తెల్లవాడుమీద సుమారు నాల్గుస్నరికు దొబ్బుస్నివాడులు కొందరు మారాయుధాలతో పోలీసు స్నిబ్బందిపై దాడి చేయగా ఇదుపుడు పోలీసులు గాయపడ్డారు.

సబ్ ఇన్స్పెక్టరు కుడ ముంజేతికి తుపాకి తూటా దెబ్బ తగిలింది. అయితే దొబ్బుస్నవాడుల కాల్పుల వల్ల సి ఆయ న గాయపడ్డాడు.

పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారు.

కాల్పులు జరిపిన వారిలో ఇదుపుడు గాయపడ్డారు. అటు తరువాత మరణించారు.

పోలీసు సబిన్‌స్పెక్టరు, తీవ్రంగా గాయపడిన ఇదుపురో ఒక పోలీసును నల్లగొండ ఆసుపత్రికి తీసుకువెళ్ళారు.

నల్గొండ జిల్లాలో పోలీసు కాల్పులు

(1 వ పేజీ తరువాయి)

స్థితి తీవ్రతను గ్రహించి, మరొక కానిస్టేబుల్ తనవద్దవున్న తుపాకితో కాల్పులు సాగించాడు.

ఫలితంగా, ఇద్దరు కార్యకర్తలు క్రింద పడిరోయారు. వారిని 15 మైళ్ళ దూరంలో వున్న నల్గొండ ఆస్పత్రికి తీసుకుపోతుండగా, దారిలోనే మృతిచెందినట్టు అధికార వర్గాలవల్ల తెలుస్తున్నది.

సంఘటన జరిగిన వెంటనే నల్గొండ జిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ అక్కడికి వెళ్ళారు.

జరిగిన క్షణ ఫలితంగా పోరింగ్‌కు మాత్రం అంతరాయం కలుగలేదని అధికారులు తెలియజేశారు.

75 శాతం ఓట్లు పోలైనట్టు అందరా వేస్తున్నారు.

గ్రామంలో ఎన్నికలు పూర్తి అయిన పిమ్మట గ్రామస్తులు విద్యాపాటి మాట్లాడుకుంటూ వుండగా సాయంత్రం సుమారు 5 గంటలకు బందోబస్తు డ్యూటీలో వున్న పోలీసు సబ్-ఇన్స్పెక్టర్ ప్రజలను రెచ్చగొట్టి విధ్వంసానికి లాఠీచార్జి చేశారని. కమ్యూనిస్టు రాష్ట్రకార్యాలయం నుంచి నిరసన ప్రకటన వెలువడింది. పోలీసు కాల్పులను ఆ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

విశాఖపట్నం జిల్లాలో ప్రత్యర్థి వర్గాల ఘర్షణ

విశాఖపట్నం జిల్లా చోడవరం నియోజకవర్గంలోని వరద గ్రామంవద్ద కాంగ్రెసు, తిరుగుబాటు కాంగ్రెసు మద్దతుదార్ల మధ్య జరిగిన సంఘర్షణలో 11 మంది గాయపడ్డారు. గాయపడినవారిలో ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

పోరింగ్ అయిపోయిన తరువాత కడప జిల్లా ఉప్పరపాలెంవద్ద ఒక వ్యక్తితో పోడిదాడు.

అనకాపల్లి నియోజకవర్గంలో వి కొత్తూరు గ్రామంవద్ద కాంగ్రెసు, కమ్యూనిస్టు కార్యకర్తలమధ్య జరిగిన సంఘర్షణలో ఇద్దరు గాయపడ్డారు.

పూండి రైల్వేస్టేషన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన అయిదుగురిలోను శ్రీకాకుళంజిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పోటీచేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎస్. లోకనాథంనాయుడు కూడా ఉన్నాడు

ఇక్కడకు అందిన పోలీసు సమాచారం ప్రకారం విన్న తెల్లవాడుమీద సుమారు నాల్గుస్నరికు దొబ్బుస్నివాడులు కొందరు మారాయుధాలతో పోలీసు స్నిబ్బందిపై దాడి చేయగా ఇదుపుడు పోలీసులు గాయపడ్డారు.

సబ్ ఇన్స్పెక్టరు కుడ ముంజేతికి తుపాకి తూటా దెబ్బ తగిలింది. అయితే దొబ్బుస్నవాడుల కాల్పుల వల్ల సి ఆయ న గాయపడ్డాడు.

పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారు.

కాల్పులు జరిపిన వారిలో ఇదుపుడు గాయపడ్డారు. అటు తరువాత మరణించారు.

పోలీసు సబిన్‌స్పెక్టరు, తీవ్రంగా గాయపడిన ఇదుపురో ఒక పోలీసును నల్లగొండ ఆసుపత్రికి చేర్చారు.

సంఘంలో కళాకారుని పాత్ర

హైదరాబాద్‌లో శ్రీ ఎన్. టి. రామారావు వివరణ

హైదరాబాద్, మార్చి 6— మానవత్వం సంపూర్ణ వికాసానికై ప్రజలలో దివ్య కలిగించే పాత్రను కళాకారుడు నిర్వహించవలసినిశ్రమవసరం ఎంతైనా వున్నదని ప్రఖ్యాత తెలుగు తమన చిత్ర నాయకుడు శ్రీ ఎన్ టి. రామారావు ఇక్కడ పేర్కొన్నారు.

కళాకారుడు తన అభిమానుల ప్రోత్సాహంతోను, అభిమానంతోను జీవిస్తాడని, అందువలనే దేవి రంగంలో 23 సంవత్సరాలుగా వుంటున్నా తాను నటుడిగా కొనసాగగలుగుతున్నానని శ్రీ రామారావు చెప్పారు.

ఇక్కడి అకౌంటెంటు జనరల్ కార్యాలయం రిక్రియేషన్ క్లబ్ విన్న ఇక్కడి ఎన్నాటు చేసిన పాంస్కృతిక కార్యక్రమానికి శ్రీ రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యాడు.

సినిమా పరిశ్రమద్వారా తాను ఆర్జించిన ప్రతి రూపాయిని తిరిగి సినిమా పరిశ్రమపైనే మదుపు పెట్టానని చెప్పి శ్రీ రామారావు ఇందుకు ఉదాహరణగా ఎన్.టి.ఆర్. ఎసిటిను పేర్కొన్నారు.

అత్యాధునికమైన పరికరాలతో ఓపిసి ఎయిర్ కండిషనర్ నిర్మించాలన్న క్లబ్ పథకానికి తన తోడ్పాటు వుందని శ్రీ రామారావు హామీ ఇచ్చారు.

సభకు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్, అకౌంటెంటు జనరల్ శ్రీ ఆర్. గణపతి ప్రసంగిస్తూ, ప్రస్తుతం దాదాపు రాష్ట్రస్థాయిలో మద్రాసులోనే వున్నాయని ఇక్కడకూడా స్టూడియోలు ప్రారంభించాలనే రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు సఫలం కాగలవన్న ఆశాభావం వెలిబుచ్చారు.

రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. రామమోహన్ తొలుత సభికులను ఆహ్వానించి, ముఖ్య అతిథికి సన్మానపత్రం సమర్పించారు. కేంద్ర ప్రభుత్వోద్యోగుల సాంస్కృతిక సంఘం కార్యదర్శి శ్రీ కె. సూర్యనారాయణకూడా శ్రీ రామారావుకు సన్మానపత్రం సమర్పించారు

క్లబ్ కార్యదర్శి శ్రీ డి. జె. గోపాలాచార్యులు ఉపోద్ఘాత పలికారు.

ఖజాంచి, దర్శకుడు శ్రీ యం యస్. రెడ్డి కూడా ప్రసంగించారు.

శ్రీ ఎ కృష్ణారావు వందన సమర్పణ చేశారు.

మైలవరం నియోజకవర్గంలో తమ వంతుకోసం వేచివున్న మహిళల క్యూ. ఓటు వేస్తున్న ముస్లిం స్త్రీ. అంధుడు ఓటు చేయడానికి తోడ్పడుతున్న హోంగార్డు.

12 సాయంత్రానికి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలఫలితాలు

మహారాష్ట్ర, మైసూర్, గుజరాత్‌లలో లెక్కింపు 11 సాయంత్రానికి పూర్తికాగలవట

న్యూఢిల్లీ, మార్చి 6— మహారాష్ట్ర, మైసూర్ గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల వలితాలు మొత్తంగా లెక్కింపు ప్రారంభమైన రోజునే - మార్చి 11 వ తేదీన వెలువడతాయి.

మరుసటిరోజున ఆంధ్రప్రదేశ్, అస్సాం హిమాచల్‌ప్రదేశ్ లో చాలాభాగం వలితాలు వెలువడతాయి.

మార్చి 11 వ తేదీనుంచి నాల్గు రోజుల కొనసాగగల ఓట్లలెక్కింపు కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ నిర్వహించింది.

16 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలలో ఓట్లలెక్కింపు నాల్గురాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి లెక్కింపు ఒకరోజువరుసగా జరుగుతుంది.

ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి రెండు రాష్ట్రాలకు మూడు రోజులు, ఒక రాష్ట్రానికి నాల్గు రోజులు పడుతుంది.

మేఘాలయా, జమ్మూ కాశ్మీర్‌లకు ఓట్ల లెక్కింపు లేదేనని నిర్ణయించవలసి వుంది.

మార్చి 11 వ తేదీన ఆంధ్రప్రదేశ్ (156 సీట్లు), అస్సాం (20), గుజరాత్ (168), హిమాచల్‌ప్రదేశ్ (32) మహారాష్ట్ర (267), మైసూరు (216) లలో ఓట్ల లెక్కింపు.

మార్చి 12 వ తేదీన ఆంధ్రప్రదేశ్ (114 సీట్లు), అస్సాం (32) బీహార్ (192), హరియానా (60) హిమాచల్‌ప్రదేశ్ (32) మధ్యప్రదేశ్ (186) మణిపూర్ (27) పంజాబ్ (62) రాజస్థాన్ (106) పశ్చిమ బెంగాల్ (3) ఢిల్లీ (46) గోవా, దయ్యూదామన్ (15) ఓట్ల లెక్కింపు.

మార్చిన 13 బీహార్ (126) హరియానా (21) హిమాచల్‌ప్రదేశ్ (1) మధ్యప్రదేశ్ (110) మణిపూర్ (31) పంజాబ్ (41) రాజస్థాన్ (77) పశ్చిమబెంగాల్ (131) గోవా, దయూ, దామన్ (14)

మణిపూర్ (1), త్రిపుర (60), పశ్చిమ బెంగాల్ (101).

మార్చి 15 వ తేదీన పశ్చిమ బెంగాల్‌లో 45 సీట్లకు ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

ఇందుర్తి నియోజకవర్గం

కాంగ్రెసు పార్టీపై ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు

హైదరాబాద్, మార్చి 6— ఎన్నికదవ తేదీన పోరింగ్ జరుగబోయే కరీంనగర్ జిల్లా ఇందుర్తి నియోజకవర్గంలో సజావుగా ఎన్నికలు జరగవానికి గా స్పెషల్ ఆబ్జర్వర్‌ను, పరిశీలకుల బృందాన్ని పంపించవలసిందని ఎన్నికల చీఫ్ కమిషనర్‌కు రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ టి. సత్యనారాయణ రెడ్డి నేడు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు అభ్యర్థి అనయాయులు దౌర్జన్య చర్యలకు ఉపక్రమిస్తున్నదని అయిన ఆరోపించారు.

హన్మకొండ వద్ద కమ్యూనిస్టు కార్యకర్తలను అపివేశారని, ప్రచారాన్ని స్తంభింపజేశారని కూడా శ్రీ సత్యనారాయణరెడ్డి ఆరోపించారు.

మార్క్సిస్టు నాయకునికి గాయాలు

కలకత్తాలో సంఘటన

కలకత్తా, మార్చి 6— తూర్పు కలకత్తాలోని బెలియాఘాటవద్ద ఒక ఎన్నికల ఊరేగింపుకు నాయకత్వం వహిస్తున్న మార్క్సిస్టు నాయకుడు, పార్లమెంటు సభ్యులు శ్రీ సమద్ ముఖర్జీపై దాడులుదాడి జరగగా ఆయనకు గాయాలు తగిలినట్టు తెలుస్తున్నది

తనపై దాడి చేసిన వారి చేతులలో కాంగ్రెసు పతాకాలు వున్నట్టు శ్రీ ముఖర్జీ చెప్పారు.

నిరసనలు అరెస్టు చేసి, ఎన్నికలు స్వేచ్ఛగా జరిగేటట్టు వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి, కేంద్ర హోంశాఖ మంత్రికి లోక్ సభ స్పీకరకు టెలిగ్రామ్స్ పంపారు.

భీమవరంలో ప్రశాంతంగా పోలింగ్

భీమవరం, మార్చి 5— భీమవరం నుంచి ఆంధ్రజ్యోతి విలేకరి ఇలా తెలియ చేస్తున్నారు.

భీమవరం అసెంబ్లీ నియోజకవర్గంలో నేటి ఉదయం ప్రశాంతంగా పోలింగ్ ప్రారంభమయింది. రంగంలో నలుగురు అభ్యర్థులు వున్నప్పటికీ, ప్రధానమైన పోటీ శ్రీ విజయకుమార్‌రాజు (కాంగ్రెస్), శ్రీ వెంకటరామరాజు (ఇండిపెండెంట్) మధ్య శ్రీ వెంకటరామరాజుకు కాంగ్రెస్ లని అసంతృప్తి వర్గీయులు కొందరు బలపడుతున్నారు.

ఆంధ్రజ్యోతి విలేకరి సర్వేటించిన ప్రాంతాలలో పోలింగ్ ప్రశాంతంగా జరుగుతున్నట్లు కనిపించింది. ఓటర్లు ఇతరుల ఒత్తిడికి లొంగకుండా తమ ఓటుహక్కు వినియోగంలో జాగరూకతతో వున్నట్లు కనిపిస్తున్నారు.

కొన్ని పోలింగ్ బూత్‌ల వద్ద పొడుగు పాటి క్యూలు కనిపించినవి.

మధ్యాహ్నం రెండు గంటలకు పట్టణ ప్రాంతాలలో 50 శాతం, గ్రామీణ ప్రాంతాలలో 60 శాతం పోలింగ్ జరిగింది. పోలింగ్ ఏర్పాట్లు సంతృప్తికరంగా వున్నాయని రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ పి. సుబ్బారావు చెప్పారు. మొత్తం ఓటర్ల సంఖ్య 80,088.

కర్నూలుజిల్లాలో పెక్కు గ్రామాలలో 99 శాతం ఓటింగ్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, మార్చి 6— కర్నూలుజిల్లా ఎమ్మిగనూర్ నియోజకవర్గంలో వందగర్ గ్రామంలో నూటికి 99 మంది ఓటుచేశారు. అలాగే నంద్యాల నియోజకవర్గంలోని దీపకరం, తోలజూర్ గ్రామాలలో కూడా నూటికి 99 వంతుల మంది ఓటు చేశారు.

నంద్యాలలో 81 శాతం, ఆళ్ళగడ్డలో 78 శాతం ఓట్లు పోలయినవి.

కర్నూలు నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 93242 కాగా 45477 మంది ఓటర్లు, ఎమ్మిగనూర్‌లోని 92100 మంది ఓటర్లలో 59948 మంది, నంద్యాలలోని 102172 మంది 82745 మంది ఓటు చేశారు.

నంద్యాలలో స్త్రీల పైచేయి

నంద్యాలలో పురుషులకంటె మహిళలు ఎక్కువ మంది ఓటుచేశారు.

ఆళ్ళగడ్డలో మొత్తం లక్ష 729 మంది ఓటర్లలో 76 223 మంది, పత్తికొండలో మొత్తం 84.772 మందిలో 53.124 మంది ఓటుచేశారు.

ఆ నియోజకవర్గాలలో సాయంత్రం 5.30 గంటల తరువాత కూడా కొన్ని ఓట్లు పోలయినవి.

కర్నూలు జిల్లాలో బుధవారం నాడు ఆదోని, ఆలూరు, డోన్ నియోజకవర్గాలలో పోరింగ్ జరుగుతుంది.

ఆలూరు నుంచి ప్రస్తుత శాసనసభ్యుడు శ్రీ పి. రాజశేఖరరావు తిరిగి పోటీచేస్తున్నారు. జిల్లాలోని 12 స్థానాలలో నాలుగుస్థానాలు పోటీ లేకుండా ఎన్నికైనారు.

డోన్‌లో పోటీ జిల్లాలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది, ఇక్కడ కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ సంజీవయ్య సన్నిహిత మిత్రుడు శ్రీ కేశన్న (కాంగ్రెసు అభ్యర్థిలో ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ ఎస్. కాసనవాడ్డితో పోటీ చేస్తున్నారు. తిరుగుబాటు కాంగ్రెసు దాన్ని ఇండిపెండెంట్ అభ్యర్థిని బలపరుస్తున్నట్టు తెలుస్తున్నది.

ఆదోని నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ హెచ్. పట్టాభిరామయ్య, మునిసిపల్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ పి. శంకరరావు మధ్య పోటీ తీవ్రంగా వుంగాందని అనుకుంటున్నారు.

అభ్యర్థి విర్యయంలో జరిగిన అవకతవకలు సవాలు చేయదానికి తాము ఇండిపెండెంట్ అభ్యర్థిని బలపరుస్తున్నట్టు తెలుగు దేశం కాంగ్రెసువాదులు చెబుతున్నారు.

ఓట్లలెక్కింపు సమయంలో పత్రికలవారిని అనుమతించే విషయం తమకు ఎట్టి తత్తులు రాలేదని జిల్లా కలెక్టరు చెప్పారు.

పర్వారు కాంగ్రెస్ అభ్యర్థికి గాయాలు

విజయవాడ, మార్చి 6— దీపాలు సమీపంలో వి పోలీసుల పట్టు జరిగిన ఒక సంఘటనలో పర్వారు నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి, ప్రస్తుత శాసనసభ్యులు శ్రీ గాది వెంకటరెడ్డికి స్వల్పగాయాలు తగిలినవి, వీరాల ఆస్పత్రిలో చేర్చారని తెలుస్తున్నది.

ఇండిపెండెంట్ అభ్యర్థికి సంబంధించిన ముగ్గురు తనపై చేయిచేసుకున్నట్టు శ్రీ రెడ్డి పర్వ తెలుస్తున్నది.

మైసూరు-మహారాష్ట్ర సరిహద్దు వివాదం

పార్లమెంటు పరిష్కరిస్తుందని శ్రీ వై. బి. చవాన్ వెల్లడి

బెల్గాం, మార్చి 6—మైసూరు-మహారాష్ట్ర సరిహద్దు వివాదం పార్లమెంటు పరిష్కారానికి ఉదయ ఎజెండా కలుపబడివుంటాయని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై.బి. చవాన్ నేడిక్కడి ఒక ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

కాంగ్రెసు మద్దతుతో బెల్గాం నుంచి పోటీ చేస్తున్న సి.పి.ఐ అభ్యర్థి శ్రీ కిష్టమెన్న ఎన్నికల ప్రచార సభలో ప్రసంగించేందుకు శ్రీ చవాన్ విమానంలో నేడిక్కడికి చేరుకున్నారు.

మహారాష్ట్రలో 55 శాతం ఓట్లు పోలింగ్

బొంబాయి: మార్చి 6— మహారాష్ట్రలో నేటి పోరింగ్‌లో మొత్తం 55 శాతం ఓట్లు పోలైనట్లు అధికార అంచనాలను బట్టి తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్ పోటీ చేస్తున్న ప్రసాద్ నియోజకవర్గంలో 75 శాతం ఓటింగ్ జరిగింది. శ్రీ నాయక్ ఈ నియోజకవర్గంనుంచి ఎన్నికలలో పోటీ చేయడం ఇది అయిదవసారి.

మహారాష్ట్ర మొదటి పట్టంగా పోరింగ్‌లో 103 నియోజకవర్గాలలో నేటి మధ్యాహ్నానికి 25 నుంచి 30 శాతం వరకు ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

మొదటి గంటలలో పోరింగ్ మందకొడిగా వున్నది, అయితే ప్రశాంతంగా జరిగిందని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌కు అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

పశారాజీలలో పోరింగ్ మమ్మరంగా జరుగగా, ధోలియాజిల్లాలో ఓటింగ్ తక్కువగా జరిగింది.

పెక్కు నియోజకవర్గాలలో ఓటింగ్ మందగొడిగా ప్రారంభమైనప్పటికీ, పది గంటల నుంచి చురుకుగా సాగింది.

హెలికాప్టర్ ప్రమాదంలో పొందిన గాయం నుంచి కోలుకుంటున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ఓటు చేయలేకపోయారు.

కరాడ్ ఉత్తర నియోజకవర్గంలోని ఎడు గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు వంద శాతం ఓటింగ్ జరిగింది. పెక్కు నియోజకవర్గాలలో పోరింగ్ శాతం 15 నుంచి 45 శాతం వరకు జరిగింది.

బీహార్

పాట్నా, మార్చి 5— బీహార్‌లో మొత్తం 80 నియోజకవర్గాలలో నేటున 55 శాతం పోరైనవి.

కొద్దిపాటి స్వల్పసంఘటనలుమినహా అన్ని నియోజకవర్గాలలో ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది.

లోకసభ ఎన్నికలు పార్టీ పాలిత రాష్ట్రంలో నేడు పోరింగ్ చాలా వరకు ప్రశాంతంగా జరిగింది.

లోకసభ ఎన్నికలలో అర్హత వల్ల 48 బూత్‌లలో తిరిగి పోరింగు అవసరమని వచ్చింది.

చంపారన్ జిల్లా సుగౌలీ నియోజకవర్గంలోని ఒక హింసాత్మక బూత్‌వద్ద పోరింగ్ జరిగిన కాల్పులలో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్ మరణించారు. ఈ సంఘటనకు ఎన్నికల సంబంధం వున్నదేమో తెలియడంలేదు.

పాట్నా పశ్చిమ నియోజక వర్గంలో కమ్యూనిస్టు, జనసంఘ వరాల మధ్య కొట్లాటలు జరిగినవి.

బీహార్‌లో ఎన్నికల కొట్లాటలు

ఒకని మరణం: పలుపురికి గాయాలు

పాట్నా, మార్చి 6— బీహార్‌లో నేటున దశలుగా జరిగే పోరింగులో నేడు మొదటి దశలో జరిగిన సంఘర్షణలలో ఒకరు మృతిచెందగా మరి ఎనుపురికి గాయాలు తగిలినవి.

ముజఫర్‌పూర్ జిల్లా బల్బంట్ నియోజకవర్గంలో కొట్లాటలో ప్రత్యర్థి వర్గాలవారు ప్రేలుడు ఆయుధాలు ప్రయోగించడంతో ఒకరు మరణించారని ఇక్కడకు అందిన అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఎన్నికల కొట్లాటల సందర్భంగా బీహార్ లోని పలు ప్రాంతాలలో మొత్తం 41 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

బీహార్ నుంచి వచ్చిన ఒక కొట్లాటలో అదనుగుడి గాయాలు తగిలినవని తెలుస్తున్నది.

రెండు కేంద్రాలలో పోరింగ్ వాయిదా

ఎన్నికల కొట్లాటల పరిణామంగా ముజఫర్‌పూర్ జిల్లా సిమోహార్ నియోజక వర్గంలో వి ఒక కేంద్రంలో సారన్ జిల్లా దరౌలా నియోజకవర్గంలో ఒక కేంద్రంలో పోరింగ్ వాయిదా వేసినట్టు ఇక్కడకు అందిన అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది.

సిమోహార్ నియోజకవర్గం గ్రామంలో ఎత్తుకు వల్ల కొట్లాట వల్ల పోరింగ్ వాయిదా పడింది.

ఎన్నికలు బహిష్కరించిన గ్రామం

గయ, మార్చి 6— గయ జిల్లా నవాదా నియోజకవర్గంలోని కొండాపూర్ గ్రామం పూర్తి బహిష్కరించింది. ఈ గ్రామంలో ఎన్ఆర్‌పి కార్యకర్తలు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఓటు పోర్ చేయించాలని రాజకీయ పార్టీలను ఆసంతృప్తితో ప్రజలు నిరసనగా ఎన్నికలను బహిష్కరించారు.

ఓటు పోర్ చేయించాలని రాజకీయ పార్టీలు చేసిన ప్రయత్నాలన్ని విఫలమైనాయి.

మూడు రాష్ట్రాలలో నేడే పోరింగ్

న్యూఢిల్లీ, మార్చి 6—మంగళవారం నాడు మూడు రాష్ట్రాలలో పోరింగ్ జరుగుతుంది. మొత్తంమీద 239 నియోజకవర్గాలలో పోటీలు తమ హక్కును వినియోగించుకుంటారు.

అస్సాంలో 114 సీట్లకు 65, బీహార్‌లో 318 సీట్లకు 80, మహారాష్ట్రలో 270 సీట్లలో 81 సీట్లకు రెండు పోరింగ్ జరుగుతుంది.

అయితే బీహార్, మహారాష్ట్రలకు రెండు జరిగే పోరింగు రెండవ పట్టం: కన్ను అసాంవాసు బీహార్‌లో 80, మహారాష్ట్రలో 108 సీట్లకు పోరింగు జరిగింది.

చీరాల ప్రకటనలు

నిజమేనా?

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, మార్చి 6—చీరాలలో కొన్ని పోలీసు కాల్పుల వ్యవస్థ ఒంగోలుజిల్లా పోలీసు సూపరింటెండెంట్ చీరాల నియోజకవర్గంలో 100 మంది కాంగ్రెసు కార్యకర్తలను కలిశారు.

శ్రీ సిద్ధారెడ్డికి సంజాయిషీ నోటీసు

(1 వ పేజీ తరువాయి)

స్థానం ప్రజలచేత ఎన్నికైనప్పటికీ మీకు సంజాయిషీ నోటీసు పంపిస్తున్నట్టు తెలుస్తున్నది.

మాజీ మంత్రి శ్రీ నాగిరెడ్డి కూడా సంజాయిషీ నోటీసు పంపినట్టు తెలుస్తున్నది.

శ్రీ ఇస్మాయిల్ రెండు రోజులనుంచి తెలంగాణాలో పర్యటిస్తున్నారు. ఆయన నేటిరాత్రి ఇక్కడకు తిరిగివస్తున్నారు. తిరిగి రేపు ఉదయం సాయిబాబా వెళతారు.

ఎ. ఐ. సి. సి. పరిశీలకులు శ్రీ ముజీర్ అహమ్మద్ కూడా తెలంగాణాలోని కొన్ని నియోజకవర్గాలలో పర్యటిస్తున్నారు. ఆయన కూడా నేటిరాత్రి తిరిగివస్తున్నారు.

ఎన్నికల తృతీయ పర్వం ముగిసిన తరువాత ఎవిమినవ లేదో అయిన ధర్మ మెమ్ తున్నారు.

శ్రీ కొంతా వారవరెడికి కూడా సంజాయిషీ నోటీసు ఇవ్వబోతున్నారు.

బీహార్‌లో ఎన్నికల కొట్లాటలు

(1 వ పేజీ తరువాయి)

లలో 64 సీట్లకు అధికార కాంగ్రెసు పోటీ చేస్తున్నది.

పంజాబ్‌లో

ఇంఫాల్, మార్చి 6— మణిపూర్‌లోని మూడుమూల కొండ ప్రాంతాలు మంచి 31 అసెంబ్లీ స్థానాలకు నేడు ప్రారంభమైన ఎన్నికల మొదటి దశలో పోరింగ్ సుమారుగా వుంది, ప్రజలలో ఈ ఎన్నికలపట్ల ఆసక్తి ఎక్కువగా వుంది.

ఇదేగా మణిపూర్ రాష్ట్రంలోని రెండు కేంద్రాలలో నేడు గందరగోళం ఏర్పడి 20 మంది తీవ్రవాదులు పోలింగ్ బూత్‌లను పోలీసులు పోలీసులు చేశారు. తరువాత ఆరాళం నిర్మలంగా వుంది. పోరింగ్ సుమారుగా సాగింది.

రాజస్థానిలో పోరింగ్

(1 వ పేజీ తరువాయి)

లలో 94 సీట్లకు అధికార కాంగ్రెసు పోటీ చేస్తున్నది.

పశ్చిమ బెంగాల్‌లో

కలకత్తా, మార్చి 6— పశ్చిమ బెంగాల్‌లో 101 సీట్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందులో 31 నియోజకవర్గాలలో ఓటింగ్ ప్రారంభమైనప్పటికీ, ఎన్నికల మొదటి దశలో పోరింగ్ సుమారుగా వుంది. ఇక్కడ ఈ పరిస్థితి వర్తించింది.

ఇదేగా మణిపూర్ రాష్ట్రంలోని రెండు కేంద్రాలలో నేడు గందరగోళం ఏర్పడి 20 మంది తీవ్రవాదులు పోలింగ్ బూత్‌లను పోలీసులు పోలీసులు చేశారు. తరువాత ఆరాళం నిర్మలంగా వుంది. పోరింగ్ సుమారుగా సాగింది.

పాక్ పత్రికలపై భుట్టో ఆంక్షలు

న్యూఢిల్లీ, మార్చి 6— ఇటీవల పాకిస్తాన్ సాయుధ దళాల నాయకత్వంలో జరిగిన మార్పులపై ఎటి వ్యాఖ్యలు చేయరాదని పాకిస్తాన్ ప్రభుత్వం నేడు పత్రికలను, పాత్రికేయులను హెచ్చరించింది.

పాకిస్తాన్ సేనాధిపతిగా జనరల్ టిక్కా ఖాను ప్రెసిడెంట్ భుట్టో నియమించిన విషయం పాఠకులకు తెలిసినదే.

"ఇటీవల సాయుధదళాల నాయకత్వంలో జరిగిన మార్పులను, సంకుచిత రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకోవడంకాని లేదా విమర్శలు చేయడంగాని సహించబడదని జరిగాయి.

ప్రభుత్వం ఆ ప్రకటనలో హెచ్చరించినట్టు రేడియో పాకిస్తాన్ తెలిపింది.

"కొన్ని-ముఖ్యమైన జాతీయ సమస్యలను" చర్చించేందుకు పాకిస్తాన్ మంత్రివర్గం నేడు రావల్పిండిలో ప్రత్యేక సమావేశం జరిపింది,

గంటసేపు మంత్రిమండలి ప్రత్యేకసమావేశం జరుగడానికి ముందు, భుట్టోకు, నేషనల్ అవామీ పార్టీ, జమాయిత్ ఇస్లామ్ నాయకులకు మధ్య మూడవసారి చర్చలు జరిగాయి.

శ్రీ సోమరాజు మృతి

కొత్తగూడెం, మార్చి 6— ప్రముఖ కార్మికుడు సింగరేణి గనుల కంపెనీ ఆఫీసర్ ఎస్. సోమరాజు తాడేపల్లి గూడెంలో వి స్వగృహంలో గత 2 వ తేదీన చనిపోయినట్లు ఇక్కడకు ఆలస్యంగా అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఆయనకు భార్య, నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు వున్నారు.

క

తెనాలిలో ఉద్రిక్తత

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

తెనాలి, మార్చి 6 —

నేటి ఉదయం ప్రశాంతంగా తెనాలిలో ప్రారంభమయిన పోలింగ్ మధ్యాహ్నానికి ఉద్రిక్త వాతావరణంతో సాగింది.

పెక్కు పోలింగు బూత్‌లవద్ద కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నన్నపనేని . ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీమతి ఇందిర అనుయాయుల మధ్య సంఘర్షణలు ప్రారంభమయ్యాయి.

ఈ పరిస్థితి దాదాపు గంటసేపు కొనసాగింది.

అదనపు పోలీసుల రప్పింపు

ఉద్రిక్త వాతావరణం, కొట్లాటలు పరికంగా కొన్ని పోలింగ్ కేంద్రాలలో మంద కొండిగా పోలింగ్ జరిగింది.

ఇంతలోనే అదనపు పోలీసు బలం రావడంతో పరిస్థితి కొంత మెరుగయింది.

సంఘర్షణలలో ఒకనికి తీవ్రంగా గాయాలు

సంఘర్షణలలో ఒక కాంగ్రెసు వలంటీర్ తీవ్రంగా గాయపడ్డారని కాంగ్రెసు ఎన్నికల కార్యాలయం వారు తెలిపారు.

ట్రాక్టర్ ప్రమాదం

నేటి సాయంత్రం యర్లపాడులో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో ఒక వృద్ధుడు మరణించాడు.

శ్రీ నన్నపనేని వెంకట్రావు అనుయాయుడు వున్న ట్రాక్టరతో. ప్రత్యర్థి వర్గం వారి ట్రాక్టరు ఢీకొన్నప్పుడు ఈ దుర్ఘటన జరిగిందని చెబుతున్నారు.

తెనాలి నియోజకవర్గంలో ఉద్రిక్త వాతావరణం దృష్ట్యా జిల్లా అధికారులు అక్కడకువచ్చి పరిస్థితిని దర్యాప్తు చేశారు.

చేబ్రోలులో సంఘర్షణలు

చేబ్రోలుకూడా స్వల్పంగా సంఘర్షణలు జరిగినిటు తెనాలికి అందిన సమాచారం ద్వారా తెలియవచ్చింది.

ఓటింగ్ సరళి

తెనాలి నియోజకవర్గం కడచిన నెలరోజులుగా సాగిన "కురుక్షేత్రం" నేటి పోలింగ్‌తో సమాప్తమయింది. ఉద్రిక్త వాతావరణంతో శ్రీ వంగవీటి రంగా అభ్యర్థి కూచినపూడి

పెళ్ళిపీటల నుంచి పోలింగ్ కేంద్రానికి

మంగళూరు, మార్చి 6 — మంగళూరు ఒకటవ నియోజకవర్గంలో ఒక వధువు పెండ్లికుమార్తె దుస్తులతోనే వివాహ మంటపం నుంచి పోలింగు కేంద్రానికి వెళ్ళి ఓటు హక్కును వినియోగించుకున్న ఉదంతం ఒకటి తెలియవచ్చింది.

ఇదే కేంద్రంలో 90 ఏళ్ళ వృద్ధురాలు, వలంటీర్స్ సహాయంతో ఓటు చేసింది.

మంగళూరు నియోజకవర్గంలో పెక్కుచోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు పోలింగ్ కేంద్రాల వద్ద అవుదూదలను కట్టివేశారు.

నియోజక వర్గంలో సాయంత్రం అందనాల ప్రకారం 65 నుంచి 70 శాతం వరకు ఓట్లు పోలయినట్లు చెబుతున్నారు.

ఈ నియోజక వర్గంలోను, తెనాలిలోను కూడా గ్రామీణ వంపన్న వర్గాలకు, ఆవర్గాలకు ప్రాతినిధ్యం వహించే కులాలకు, వెనుకబడిన తరగతులకు మధ్య ఎన్నికల "సమరం" జరిగిందని అంటున్నారు.

అయితే "సిద్ధాంతాలను" విశ్వసించిన వారు కులతత్వానికి లోనుకాకుండా కాంగ్రెసు అభ్యర్థికి అనుకూలంగా పనిచేశారు. ఇదే పరిస్థితి ప్రత్యర్థివర్గం శిబిరంలో కూడా కొన్ని గ్రామాలో కన్పించింది.

ముఖ్యంగా మాజీ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీఉన్నవ చింతయ్య, శ్రీ ఎ. వి. ఎస్.ఆర్. అంజనేయులు, శ్రీ సుబ్బారావు(వృత్తులు కాంగ్రెసు అభ్యర్థికి అనుకూలంగా విశేషంగా ప్రచారం చేశారని అంటున్నారు.

మొత్తంమీద ఈ నియోజకవర్గంలో "అగ్రకులాల మధ్య ఒప్పందం" జరిగిందని, అది ప్రాతిపదికపై హిచ్చుగా పోలింగ్ సరళి వుందని అంటున్నారు.

కూచినపూడి, తెనాలి నియోజకవర్గాలలో "డబ్బు" ప్రభావం కూడా లేకపోలేదు.

డబ్బు ప్రభావం వున్నచోట్ల "ఇందిరా గాంధి గారి" అదృశ్యమయినట్లు కన్పిస్తున్నది. ఇండిపెండెంట్‌తో సహా ఇతర పార్టీల అభ్యర్థులు కూడా అవసరమైనచోట్ల "ఈ అయుధాన్ని వినియోగించారు."

వేమూరు నియోజకవర్గంలో ఒక గ్రామంలో కొందరు శ్రీలు పురుషులు (వ్యవసాయ కూలీలు) గుమిగూడి వుండగా "ఎందుకు మీరు ఓటుచేయకుండా వున్నారు" అని "ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి ప్రశ్నించగా మధ్య దిగారీలు డబ్బుకాజేశారు. అ విషయం తెలిశేగానే ఓటు చేయమ" అని అన్నారు.

కూచినపూడి నియోజకవర్గంలో చెదురు మదురు సంఘర్షణ

కూచినపూడి నియోజకవర్గంలో మొత్తం మీద పోలింగ్ ప్రశాంతంగా జరిగినప్పటికి చెదురుమదురుగా సంఘర్షణలు కూడా జరగకపోలేదు.

పసమట బండెలవారిపాలెంలో హరిజన వాడలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినట్లు రేపల్లెకు నేటి మధ్యాహ్నం అందిన సమాచారం ద్వారా తెలియవచ్చింది.

అదనపు పోలీసులు తరలింపు

ఆ ప్రాంతానికి హుటాహుటిని అదనపు పోలీసులను తరలించారు.

రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి శ్రీ అనగాని భగవంతరావుకే విశేషంగా విజయావకాశాలు వున్నట్లు చెబుతున్నారు.

రాశిఫలం

7-3-1972 మంగళవారం

1893 శక ఫాల్గుణ 17

రాహుకాలం సా 3.0 ల 4.30. యమగండం సా 9.0ల 10 30. సా 1.30ల 3.0. దు. సా 8.44 ల 9.32 పుదు, రా 10.59 ల 11 46

సప్తమి మంచిది. అధికభాగం అనూరాధ, సామాన్యదినము. దైవికకార్యములు సాధింపవచ్చును.

దినఫలం: ఈ నాడు జన్మించినవారు సంతానంవల్ల ప్రేమకలిగి వుంటారు. కాంతంతో పనులను సాధిస్తారు. ప్రతివిలోను విజయాన్ని సాధిస్తారు. అనేకులకు సహకరించి కీర్తి పొందుతారు. లఘువరిత్రములు చేపట్టడం సుఖం.

మేషం: చంద్రాష్టమం. ధనసంబంధమైన చర్యలకు అశుభం. ఆరోగ్యం బాగుండదు. వృత్తి, ఉద్యోగాలలో అసౌఖ్యం. అధికారుల ఆగ్రహం వుంటుంది. దైవికకార్యాలు నెరవేరతాయి.

వృషభం: కుటుంబ సుఖం. ప్రయాణాలలో సౌఖ్యం. విద్యారంగంలో ప్రోత్సాహం, ఆస్తి సంబంధమైన చర్యలు మార్పులలో శుభం. శుభవార్తా శ్రవణం. సంఘమున గౌరవం పెరుగుట.

మిథునం ప్రయాణాలలో సౌఖ్యం. ఆస్తి సంబంధమైన చర్యలకు అనుకూలం. వృత్తి ఉద్యోగాలలో ప్రోత్సాహం. ధనాదాయం బాగుంటుంది. పనులలో ఆటంకాలు.

కటకం: కుటుంబసుఖం, సంతానానికి శుభం, అధికారుల ఆదరణ పెరుగుతుంది, ఆస్తి మార్పులతో సౌకర్యాలు. విద్యారంగమున ప్రాకాంతత వుండును.

సింహం: దైవికకార్యాలకు శుభంఅధికం. ఆర్థిక సమస్యలను చర్చించవచ్చు. నూతన పెట్టుబడుల లాభిస్తాయి. ప్రయాణాలలో సుఖం, లాభం.

కన్య: కుటుంబసుఖం హెచ్చు. ధన సంబంధమైన పెట్టుబడుల లాభదాయకం. సంతాన సంబంధమైన శుభవార్తలు. వృత్తి ఉద్యోగంలో గౌరవం పెంపు, అధికారుల ఆదరణ.

తుల: సామాన్య దినం. దైవిక కార్యాలకు యత్నించడం శుభం, నూతన బాధ్యతలు, ఆస్తి సంబంధమయిన మార్పులు అనుకూలింపవు. కుటుంబంలో సుఖసంతోషాలు తక్కువ.

వృశ్చికం: కుటుంబమందు సుఖంతక్కువ. ప్రయాణాలు లాభించును. శుభవార్తా శ్రవణము. విద్యారంగమున అభివృద్ధి. ఆస్తిసంబంధ చర్యలు సామాన్య ఫలమిచ్చును.

ధనుస్సు: అధికారుల విరోధరణ. వృత్తి ఉద్యోగాలలో చిక్కులు, సంతాన సుఖం. ప్రయాణాలలో సౌకర్యం, విద్యారంగంలో అభివృద్ధి ఆస్తి సంబంధమయిన వ్యవహారాలలో అనుకూలం.

మకరం: కుటుంబ సుఖం. ధనాదాయం బాగుంటుంది. ప్రయాణాలు లాభదాయకం. సంతానంవలన సంతోషం, అధికారుల అభిమానాలు.

కుంభం: ధనాదాయం బాగుంటుంది. ప్రయాణాలు శుభం. వృత్తి ఉద్యోగాలలో విజయం. కుటుంబ సుఖం. ఆరోగ్యం బాగుంటుంది.

మీనం: కుటుంబ సుఖం. ఆర్థిక సమస్యలను చర్చించవచ్చు. సంతానం సంతోషంతో వుంటుంది. స్థిరాస్తి చర్చలు సహకరించును. విద్యారంగంలో పురోభివృద్ధి. అధికారుల ఆదరణ.

—చల్లావారు

పీకింగ్‌లో చైనీస్ సంగీత నాటకాన్ని తిలకిస్తున్న ప్రధాని చౌ ఎన్-లై, ప్రెసిడెంట్ నిక్సన్, మావో సతి చియాంగ్‌చింగ్

కృష్ణాజిల్లాలో ముమ్మరంగా పోలింగ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ మార్చి 6 —

ఆర్థిక మంత్రి శ్రీ అనగాని భగవంతరావు పోటీ చేస్తున్న కూచినపూడి నియోజకవర్గంలోను, తెనాలిలోను పోలింగ్ ముమ్మరంగా జరిగింది.

కృష్ణా జిల్లాలో 65 నుంచి 75 శాతం వరకు ఓట్లు పోలయినట్లు అంచనా. గుడివాడ, మల్లేశ్వరం నియోజకవర్గాలలో అత్యధిక శాతం ఓటర్లు (75 శాతం) తమ ఓటింగ్ హక్కును వినియోగించుకున్నారు.

నందిగామ, మైలవరం నియోజకవర్గాలలో 70 శాతం, గన్నవరంలో 65 శాతం ఓట్లు పోలుకాగా, విజయవాడ తూర్పు, నూజివీడు నియోజకవర్గాలలో 60 శాతానికి మించి పోలు కాలేదని తెలుస్తున్నది, కృష్ణాజిల్లాలో అతితక్కువగా కైకలూరులో 50 శాతం ఓట్ల మాత్రం పోలయినవి.

కృష్ణాజిలా మల్లేశ్వరం గుడివాడనియోజకవర్గాలలో ఎక్కువ శాతం ఓట్లు పోలైనట్లు తెలుస్తున్నది. ఈ రెండు నియోజకవర్గాలలో 75 శాతం ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నట్లు అనధికార అందనాలనుబట్టి తెలుస్తున్నది

నందిగామ, మైలవరం నియోజకవర్గాలలో 70 శాతం, గన్నవరం నియోజకవర్గంలో 65 శాతం పోలింగ్ జరిగింది.

విజయవాడ తూర్పు, నూజివీడు నియోజకవర్గాలు 60 శాతం ఓటు చేయగా కైకలూరు నియోజకవర్గంలో 50 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

గన్నవరం నియోజకవర్గంలో ఒక పోలింగ్ బూత్ వద్ద మొత్తం మహిళ ఓటర్లు 744 మందిలో 612 మంది ఓటు చేశారు. మరొక కేంద్రంలో 735 మందిలోను 561 మంది ఓటు చేశారు.

గన్నవరం నియోజకవర్గంలో 70 నుంచి 80 శాతం వరకు పోలింగ్ జరిగింది.

గన్నవరం నియోజకవర్గంలోని కేసరపల్లి గ్రామంలో మొత్తం 820మంది మహిళ ఓటర్లలో 632 మంది ఓటు చేశారు.

ఇబ్రీపేట మునిసిపల్ స్కూలులోని పోలింగ్ స్టేషన్‌లోని నాలుగు పోలింగ్ కేంద్రాలలో మధ్యాహ్నం 3.30 గంటల 52 శాతానికి పైగా ఓట్లు పోలైనట్లు తెలుస్తున్నది, బాదవపేటలో ని నాలుగు పోలింగ్ కేంద్రాలలోను బిషప్ అజరయ్య గర్ల్స్ హైస్కూలులోని పోలింగ్ స్టేషనలోను 50 శాతం నుంచి 60 శాతం వరకు ఓట్లు పోల్ అయినట్లు పోలింగు అధికారులు తెలిపారు. ముఖ్యంపాడు పోలింగు కేంద్రాలలో పెద్ద ఎత్తున పోలింగు జరిగింది. ఈ కేంద్రాలలో 70 శాతం ఓట్లు పోలైనట్లు అంచనా.

గన్నవరం నియోజకవర్గం

గన్నవరం నియోజకవర్గంలో 70167 ఓటర్లు కలరు. అందులో సుమారు 75 శాతం ఓట్లు పోలు అయినాయి.

ఈ నియోజక వర్గంలో పురుషులకంటె స్త్రీలు అధికంగా వచ్చి పోలుచేశారు.

గన్నవరం పట్టణంలో 44 పోలింగు బూత్‌లో 80 శాతం. 43 బూత్ 60 శాతం 48 బూత్‌లో 60 శాతం 47 స్త్రీల బూతులు సుమారు 82 శాతం, ఓట్లు పోలుఅయినాయి.

ఇక్కడ పోటీ సి పి యం, సి. పి. ఐ. కాంగ్రెసు పార్టీల మధ్య ముఖ్యంగా జరిగింది కాంగ్రెసు పార్టీ అభ్యర్థి శ్రీ కావడంవల్ల ఈ నియోజకవర్గంలో స్త్రీలు అధికంగా వచ్చి పోలు చేసినట్లు కనుపించింది. కాంగ్రెసు అభ్యర్థి కివిజయావకాశాలు హెచ్చుగా కలవని అక్కడ వారు అన్నారు.

గంటూరు ఒకటవ నియోజకవర్గంలోని మొత్తం 87 677 ఓట్లలను 56 5 శాతం ఓట్లు పోలైనట్లు ఆంధ్రజ్యోతి గుంటూరు ప్రతినిధి తెలియచేస్తున్నారు.

మొత్తం 49.459 ఓట్లు పోలైనవి.

గుడివాడ

గుడివాడ, కైకలూరు నియోజకవర్గాలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు గుడివాడ నుంచి "ఆంధ్రజ్యోతి" విలేకరి తెలియజేస్తున్నారు.

గుడివాడలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కటారి సత్యనారాయణరావు, మార్క్సిస్టు అభ్యర్థులమధ్య పోటీ తీవ్రంగా వుంది. ఒకరు పక్షంవారు తామే గెలవగలమని చెప్పుకుంటున్నారు.

గుడివాడ పట్టణంలో 75 శాతం ఓట్లు, గ్రామాలలో 72 శాతం ఓట్లు పోలైనవి చౌదర్తి పాడు గ్రామంలో మధ్యాహ్నానికి 66 శాతం ఓట్లు పోలుకాగా, జుయురం గ్రామంలో మొత్తం ఓట్లలో 80 శాతం పోలయినవి.

కాంతిభద్రతలను కాపాడడానికి డి ఎస్ పి.ఎస్ సుబ్బారాయుడు పర్యవేక్షణ క్రింద గట్టి పోలీసు బందోబస్తు చేశారు.

కైకలూరు

కైకలూరు నియోజకవర్గంలో ప్రశాంతంగా ఓటింగ్ జరిగింది. నియోజకవర్గంలో 50 శాతానికి మించి ఓట్లు పోలు కాలేదు. కైకలూరు నియోజకవర్గంలో మధ్యాహ్నానికి 35 శాతం ఓట్లు పోలయినవి.

ఆర్. డి. ఓ. ఎస్. వి. హెచ్. శాస్త్రి కైకలూరు, గుడివాడ నియోజకవర్గాలలో ప్రశాంతంగా పోలింగ్ జరిగినట్లు పత్రికల వారితో చెప్పారు.

కొమ్మిచోట్ల పోలింగ్ చాలామందకొడిగా వుంది. గుడివాడ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కటారి సత్యనారాయణరావు మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ పుట్టగుంట సుబ్బారావుమధ్య పోటీ తీవ్రంగా వుంది.

ఏలూరు

మధ్యాహ్నం ఒంటిగంటకు ఏలూరు కాదేపల్లిగూడెం, భీమవరం నియోజకవర్గాలలో 50 శాతం, నరసాపురం నియోజకవర్గంలో 45 అదనం, కొవ్వూరు నియోజకవర్గంలో 40 శాతం పోలింగ్ జరిగినట్లు ఆంధ్రజ్యోతి ఏలూరు ప్రతినిధి తెలియజేస్తున్నారు. మహిళలు ఎక్కువగా పోలింగ్‌లో పాల్గొన్నారు.

కార్మికవర్గాలు వున్న ప్రదేశాలలో పోలింగ్ చురుకుగా జరిగింది.

ఆరు రాష్ట్రాలలో పోలింగ్ వింతలు

హైదరాబాద్ మార్చి 6 — ఒక పోలింగ్ బూత్‌కు 100 మీటర్లదూరంలో ఒక తెల్ల ఆవును, దూడను కట్టివేశారు ఈ దృశ్యం కాంగ్రెసు అభ్యర్థి అనుయాయులకు, ప్రత్యర్థులకు వినోదం కలిగించింది ఇరువురు స్త్రీలు పోలింగ్ బూత్‌కు వెడుతూ దూడను బుజగించి వెళ్ళారు.

మల్లేపల్లి ప్రాంతంలో ఓటు చేసినవారిలో 65 ఏళ్ళ అంధుడు ఒకడు వున్నాడు.

ఒక విలేకరి ప్రశ్నకు జవాబుగా ఈయన ఇలా చెప్పారు.

"బాబా నేను ఎవరికి ఓటు చేశానో నాకు తెలుసు అభ్యర్థులు అడుగురిలో అతడే ఉత్తముడు."

* * *

నేటి మధ్యాహ్నం మండుటెండనుకూడా లెక్కచేయకుండా 90 ఏళ్ళ వృద్ధ మహిళలు ఇరువురు ముంబాడ్ కాలేజివద్ద ఓటు చేశారు.

* * *

ఎవరికి ఓటు చేస్తారని ప్రశ్నించడం చెడు పద్ధతి అని అహమ్మదాబాద్ నియోజకవర్గంలో ఒక ఓటరు వ్యాఖ్యానించాడు. తనను అలా ప్రశ్నించినందుకు విరసన సూచకంగా ఆయన ఎవరికీ ఓటు చేయకుండా వెళ్ళిపోయాడు.

* * *

బనస్కాంత నియోజకవర్గంలో ఒక బోగస్ ఓటు చేయడానికి ముస్లిం ఓటర్లు కొందరు ఒంటెలమీద వచ్చారు.

* * *

బ్రోచ్ పట్టణంలో పోలింగ్ మిక్కిలి మందకొడిగా వుంది.

కాంతిలాల్‌వాడి పోలింగ్ బూత్‌వద్ద మొదట రెండు గంటలలో ఒక్క ఓటుకూడా పడలేదు కనీసం 15 పోలింగ్ కేంద్రాలలో మధ్యాహ్నంవరకు పదినుంచి 15 ఓట్లు మాత్రం పోలైనవి.

* * *

అహ్మదాబాద్‌లో దరియాపూర్ వద్ద 70 ఏళ్ళమహిళ కొడుకుతో కలిసివస్తూ పోలింగ్ బూత్‌నుంచి బయటకు వచ్చింది. ఎంత దూరంనుంచి శ్రమపడివచ్చి, రెండుగంటలు క్యూలో నిలబడి లోపలికివెడితే ఓటర్ల జాబితాలో పేరు లేదన్నారట గత పార్లమెంటరీ ఎన్నికలలో ఓటుచేశానని ఆమె వాదించింది.

* * *

బరోడానగరం రాజపురాయిన్ వద్ద ఒక శత వృద్ధు ఎవరి సహాయం లేకుండా నడచి వెళ్ళి ఓటుచేస్తున్న దృశ్యం చూడడానికి పలువురు గుమికూడారు.

* * *

బరోడాలో సుమారు 12 మంది అంధులు తమ బంధువుల సహాయంతో ఓటు చేశారు.

* * *

మోర్బిలో మరొక శతవృద్ధు ఎవరి సహాయం లేకుండా స్వయంగా ఓటు చేశారు.

* * *

భావనగర్‌లో స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ హర్దాస్ మెహతా ఆదుగురు అభ్యర్థులలో ఎవరికీ ఓటు చేయలేదు. తన ఓటుకు అర్హుడైన అభ్యర్థి ఎవరూ లేరని పేర్కొంటూ ఆయన ఎన్నికల నిబంధనలలో 41 (2) నిబంధన క్రింద డ్యాలట్ పత్రాన్ని ప్రిసైడింగ్ ఆఫీసరుకు అందచేశారు.

* * *

కేంద్ర మంత్రి శ్రీ చవాన్ జన్మస్థలమైన కరాడ్ డ్యాలట్ పేపరుకు పూజలో ఓటింగ్ ప్రారంభమయింది. పెక్కుపోలింగ్ బూతులవద్ద ప్రసాదం పంచిపెట్టారు.

* * *

ఇంబీవద్ద ఒక శతవృద్ధు పనూల్ వద్ద ఒక అంధుడు అందరి కంటె ముందు ఓటు చేశారు.

* * *

షోలాపూర్ జిల్లా వాడ్‌గావ్ గ్రామంలో 90 ఏళ్ళ వృద్ధురాలు మూగదు మునిసిపల్ పరిషత్‌లో ఓటు చేసింది.

అదే గ్రామంలో 13 మంది అంధులు అధికారుల సహాయంతో ఓటు చేశారు.

* * *

దాతాపూర్ క్షయవ్యాధి చికిత్సా కేంద్రం నుంచి 382 మంది రోగులు వైద్య నడిచి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

* * *

నాగపూర్‌జిలా కాట్మేశ్వర్ నియోజకవర్గంలో ఓటుచేయడానికి బయలుదేరిన ఒక వృద్ధుడు గుండె పోటువల్ల ఆకస్మికంగా మరణించాడు.

* * *

రత్నగిరి జిల్లా దాపోలిలో పలువురు ఓటర్లు "ప్రజాస్వామ్య దేవాలయం" వద్ద గౌరవం ప్రదర్శించడానికి అన్నట్టు పాదరక్షలు బయట విడిచివెళ్ళారు.

* * *

బెంగళూరు నగరం మధ్యలో వున్న రవీంద్రకళాక్షేత్ర బూత్‌లో మొదటి అయిదు గంటలలో మూడుఓట్లు మాత్రమే పోలైనవి.

అయితే మొత్తంమీద నియోజకవర్గంలో 60 శాతం ఓట్లు పోలైనవి.

* * *

హిమాచల్ ప్రదేశ్‌లోని నిర్మౌర్, బిలాస్‌పూర్, మహాసు జిలాలలో మొత్తం 15 మంది అంధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో ముగ్గురు మహిళలు.

* * *

పనాజి వద్ద 70 ఏళ్ళ అంధుడు అయిదు మైళ్ళ దూరం నడిచి వచ్చి ఓటు చేశాడు.

బోటుమునిగి 37 మంది మృతి

దార్-ఎ-సలామ్, మార్చి 6 — ఇక్కడికి 1050 కిలోమీటర్ల దూరంలో కిగోమ అనేచోట వున్న ఒక సరస్సులో ఒక బోటు మునిగినందున 37 మంది ప్రయాణీకులు మరణించారు.

ఇండియన్ ఎయిర్‌ఫోర్సులో రిక్రూట్‌మెంట్

ఎక్స్‌క్లూసివ్-I రాడార్ మెకానిక్ ((గ్రూప్-I) గ్రేడ్‌లో ఎయిర్‌మన్‌గా తగిన అభ్యర్థులను ఎన్నుకొనుటకు రిక్రూట్‌మెంట్ ప్రోగ్రాం దిగువ షెడ్యూలు ప్రకారము జరుగును.

తేదీ	కాలము	పెట్టు మరియు ఇంటర్వ్యూ జరుగు స్థలము
గంటలో ఒక్క శ్రీ ఓటు రాలేదు.	0 గం.	ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి ఆఫీసు, విశాఖపట్టణం.

ఆంధ్రప్రదేశ్ శ్రీలు ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే చెందివుండాలి.

(బి) పెన్షింగ్ తేదీనాటికి 18-22½ సంవత్సరవయస్సుకలిగివుండాలి. (1-10-49 ముందుగా మరియు 14-3-54 తర్వాత జన్మించిన అభ్యర్థులు అనర్హులు.) (సి) విద్యార్హతలు: (i) ఎక్స్‌క్లూసివ్ I: సైన్సు మరియు కేంద్ర ప్రభుత్వము క్రింద సర్టిఫికేట్ పరీక్షకు రిక్రూట్‌మెంటుకుగాను భారత ప్రభుత్వముచే గుర్తింపబడిన స్టేట్ పాలిటెక్నిక్ నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా (సెకండ్ క్లాస్ మరియు అపైన మాత్రమే) తో మెట్రిక్యులేషన్ / హయ్యర్ సెకండరీ / ఎస్ ఎస్. సి / ఎస్ ఎస్. ఎల్. సి. (ii) రాడార్ మెకానిక్స్ మెట్రిక్యులేషన్ / సైన్స్‌తో హయ్యర్ సెకండరీ మరియు టెలికమ్యూనికేషన్ డిప్లొమా / రేడియో / ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రానిక్ సబ్జక్టుతో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్.

కనీస శారీరక స్థితి:

(ఎ) ఎత్తు 152.40 సెం.మీ. (5') (బి) బరువు: 47.67 కి.గ్రా (105.పౌ)(సి) ఛాతి 76.20 సెం మీ. (30") గాలి పీల్చినపుడు 81 28 సెం మీ. (32"). చూపు. వివికిడి మరియు మామూలుఆరోగ్యము సరియైనస్థితిలో వుండాలి. చెవులుసరిక్కులింగా వుండాలి.

జీతము & అలవెన్స్:

శిక్షణ కాలములో	శిక్షణ తర్వాత
ఉచిత ఆహారము. వసతి, దుస్తులు, క్రీడలు మెడికల్ ట్రీట్‌మెంటు వగైరాలతో నెలకు జీతము రు. 203/.	ఉచిత ఆహారము, వసతి, దుస్తులు, క్రీడలు, మెడికల్ ట్రీట్‌మెంటు వగైరాలతో బేసిక్ జీతము & అలవెన్సులు నెలకు రు. 280/- ఆ తర్వాత మాస్టర్ వారంటు ఆఫీసరు రాంక్ వరకు ప్రమోషనుతోపాటు నెలకు రు.513/.

సర్వీసు షరతులు. నిబంధనలు: 55 సంవత్సరములవరకు పొడిగించబడినట్లు 5 సంవత్సరముల రిజర్వు సర్వీసుతో 15 సంవత్సరములు రెగ్యులర్ సర్వీసు. పెలవు సౌకర్యాలు: ఉచిత పైల్వే వారంటు మరియు ఇతర ప్రయాణ కన్సెషన్‌తో సర్వీసు ననుసరించి 60 రోజులు సాంవత్సరిక మరియు 30 రోజులు కాజువల్ పెలవులు.

కావలసిన సర్టిఫికెట్లు: (ఎ) ఒరిజినల్ బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ (మెట్రిక్ / ఎస్ ఎస్. ఎల్. సి. / హెచ్. ఎస్. సి.) సర్టిఫికెటు మరియు మార్కుషీటు/మెమొరాండం ఆఫ్ మార్కుస్. (ప్రొవిజినల్ సర్టిఫికెటు మరియు ట్రాన్సుపర్ సర్టిఫికెట్ అంగీకరించబడదు.)

(బి) బోర్డు/ సెట్ పాలిటెక్నిక్ లండి ఒరిజినల్ డిప్లొమా.

(సి) గత ఆరు మాసములలో గజిటెడ్ ఆఫీసరు / హెడ్మాస్టరు / ప్రిన్సిపాల్ చే సంతకము చేయబడిన నడవడిక సర్టిఫికెట్టు.

(డి) ఆంధ్రప్రదేశ్ కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు దిగువ సర్టిఫికెట్లు దాఖలుచేయాలి. (i) తల్లితండ్రులు ఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తున్నట్లయితే, వారు నివసించే ఆఫీసు / యూనిట్ అధికారినుంచి తత్సంబంధమైన సర్టిఫికెట్. (ii) శాశ్వతంగా ఆంధ్రప్రదేశ్‌లో స్థిరపడినవో మజిస్ట్రేట్ నుంచి తత్సంబంధమైన సర్టిఫికెట్

నోటు: పై తెల్పిన సర్టిఫికెట్లు ఒరిజినల్‌లో దాఖలుచేయకున్నచో అభ్యర్థులు పోస్టులకు హాజరగుటకు అనుమతింపబడరు. ఒకసారి హాజరైనట్లయితే అభ్యర్థులు ఏవరి కైను తేదీనుంచి మూడు నెలలు పూర్తియైన తర్వాతనే తిరిగి హాజరు కావచ్చును.

పెలక్షను: అభ్యర్థి సామర్థ్యత, అభిరుచిని ఆధారపడి టెక్నికలి, టెక్నికల్ గ్రేడ్‌లో పెలక్షను జరుగును. రిక్రూటింగ్ ఆఫీసరు నిర్వహించబడు వివిధ టెస్టులలో అతను చూపిన నైపుణ్యాన్నిబట్టి ఇది క్రోడీకరించబడును. రిక్రూటింగ్ ప్రదేశములో ఆప్రోప్రియేట్ టెస్టులు మరియు మెడికల్ పరీక్షలు ఎనిమిది రోజులపాటు కొనసాగించబడును. పరీక్షలు ప్రాయడానికి పెన్సిలు, పెన్నిస్ (రెండూను) తెచ్చుకోవాలి లంచ్/టిఫిన్ కూడ తెచ్చుకోవాలి. భోజన, వసతి ఏర్పాటు స్వయంగా చూచుకోవాలి. మొదటిరోజున అంగీకరించబడిన అభ్యర్థి మాత్రమే ఆ తర్వాత రోజులు పెట్టుచేయబడును. davp 682 (556)/71

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ హెల్తు ఇంజనీరింగు డిపార్టుమెంటు
టెండరు నోటీసు

1 ఈ దిగువ పనికి ఎల్. ఎస్ కంట్రాక్టు మీద సీల్డు టెండరు మూసారంటెండింగు ఇంజనీరు (పబ్లిక్‌హెల్తు) తూర్పు సర్కిల్, అరండల్‌పేట 3 వ లైను, గుంటూరు-2 వారిచే ది. 12-4-72 3 గంటలవరకు తీసుకొని అదేరోజు మ॥ 3.30 గంటలకు తెరువబడును.

వ. నెం	వివరములు	ధరావత్తు సొమ్ము	టెండరు షెడ్యూలు ఖరీదు	పని గడువు
1.	గుంటూరు నూయేస్ స్కీము బ్లాక్ 1 మెయిన్ నూయార్ నెం. 1 మీద బ్రాంచి నూయార్స్, యార్డ్ వర్కుతో సహా కలుపుకొని, స్టోర్ షెడ్ పైప్ వేసి జాయింట్ చేసి కెన్టింగు చేయుట. మాన్‌హోల్స్, డ్రాప్ జంక్షన్స్ వెంటిలేటింగు షాఫ్ట్స్ మొదలైనవి బ్రాంచి నూయర్సు 1 నుండి 153 వరకు నిర్మించుట.	రు. 10 958/-	రు. 42 (పోస్టేజి ఛార్జీలతోసహా)	9 మాసములు

2. టెండరు డాక్యుమెంట్లు ధరఖాస్తుమీద ది. 15-3-72 నుండి సూపరింటెండింగ్ ఇంజనీరు పబ్లిక్ హెల్తు తూర్పు సర్కిల్, అరండల్‌పేట 3 వ లైను, గుంటూరు-2 వారినుండి పొందవచ్చును. షెడ్యూలు ఖరీదు పై సుదుపరిందిన ప్రకారం (తిరిగి ఇవ్వబడదు). ఏ సబ్ డివిజనీ, పేటీ ట్రెజరీ, పేటీ ట్రెజరీ బ్యాంకులలో పైన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (పబ్లిక్ హెల్తు) గుంటూరు-2, పి డబ్ల్యు. III ఓ. ఆర్ అకౌంటు క్రింద చెల్లించి పదిరు ట్రెజరీ చలాను దరఖాస్తుతో జతపరిచి పంపవలెను. మనిఆర్డర్లు, చెక్కులు, డ్రాఫులు అంగీకరింపబడవు

ది. 22-3-72 తేదీ తదుపరి టెండరు షెడ్యూలుకొరకు చేసే దరఖాస్తులు సాధారణముగా పరిశీలింపబడవు.

3. టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపినచో దాని కారణముచేగాని, తదితర అలక్ష్యములకు లేదా డాక్యుమెంట్లు దరఖాస్తుదారులకు సకాలములో చేరకపోయిందుకు డిపార్టుమెంటు బాధ్యత వహించదు అందువల టెండరు పెట్టదలచినవారు తమ దరఖాస్తులను తగినంత ముందుగా పంపవలయును.

4 టెండరు డిపార్టుమెంటు వారు సప్లయి చేసిన నిర్ణీత ఫారములలోనే దాఖలు చేయవలెను. వాటిని సీలువేసిన కవరులో పెట్టి కవరుపైన పని పేరు, టెండరు తెరచు తేదీ తెలియచూ. 'టెండరు" అని వ్రాసి పంపవలయును. మనిఆర్డర్లు, చెక్కులు, డ్రాఫులు ధరావత్తు సొమ్ముక్రింద అంగీకరింపబడవు ధరావత్తు సొమ్ము ట్రెజరీ చలానాగాను, డిమాండ్ డ్రాఫ్ట్ రూపమునగాని చెల్లించవలయును.

5. ఇదివరకు గవర్నమెంటు ఆర్డరు నెం 1077 పి.డబ్ల్యు తేది 10-1-67 ప్రకారము రిజిష్టరు కాని కాంట్రాక్టరులు, చలానద్వారా రు. 25/- గు

తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో 80 శాతం ఓట్లు పోలైనట్టు అంచనా

విశాఖజిల్లాలో 50 శాతం మాత్రమే ఓట్లు

తాడేపల్లిగూడెం, మార్చి 6— తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో నిన్న ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. సుమారు 80 శాతం ఓట్లు పోలైనాయి, అన్ని కేంద్రాలలోను శ్రీలు ఓటర్లు ఎక్కువగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఓటింగ్ నమూనా వ్యత్యాసం కలుగుచేయవలసి రావడంవల్ల పోలింగ్ చురుకుగా సాగలేదు.

ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ ఈలి అంజయ్యకు ఎక్కువ ఓట్లు పడినట్టు భావిస్తున్నారు.

విశాఖ జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్

విశాఖపట్నం, మార్చి 6— విశాఖపట్నం జిల్లాలోని 9 నియోజకవర్గాలలో నిన్నప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. సగటుననుమారు 50 శాతం ఓట్లు పోలైనాయి. యలమంచిలి 70 శాతానికిపైగా ఓట్లు పోలు కాగా, పాడేరు నియోజకవర్గంలో 40 శాతానికి తక్కువగా ఓట్లు పోలైనాయి, లోగపురం, అనకాపల్లి నియోజకవర్గాలలో 60 శాతం, చింతపల్లిలో 50 శాతం, విశాఖపట్నం-2లో సుమారు 50 శాతం గాంధీ విజయనగరం నియోజకవర్గాలలో 50-60 శాతం మధ్య ఓట్లు పోలైనాయి.

ఎన్నికలవల్ల ఓటర్లలో అంత ఉత్సాహం కనిపించలేదు. పేదలు, నిరక్షరాస్యులు ఎక్కువగా ఓటింగులో పాల్గొనగా, స్త్రీలు విద్యావంతులు ఎక్కువమంది ఓటింగులో పాల్గొనలేదు.

గుల్లలవాలెంలో ఇద్దరు, మల్కాపురంలో ఒకరు అందులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

యలమంచిలి, అనకాపల్లి నియోజకవర్గాలలో గిరిజన ఓటర్లు దూరప్రాంతాలనుంచి కూడావచ్చి ఓటింగ్‌లో పాల్గొన్నారు.

ఈసారి ఎన్నికలలో హింసా పోయింతగంగాని, అభ్యర్థులు ఇచ్చినధనం ఓటర్లకు చేరకపోవడం పోలింగ్ మందంగా సాగడానికి కారణమంటున్నారు.

విశాఖపట్నం.2 నియోజకవర్గంలోని జాపలిపాలెం కేంద్రంలో దాదాపు నాలుగువందల పేద ఓటర్ల జాబితాలో కనిపింపకపోయేసరికి కొంత గందరగోళం ఏర్పడింది. కాని, తరువాత అదే నియోజకవర్గంలో మరి ఒక కేంద్రం జాబితాలో కనిపించాయి.

రామమూర్తి పంతులు పేటలో మొదటి గంటలో ఒక్క స్త్రీ ఓటరుకూడా పోలింగ్‌కు రాలేదు.

కొన్ని పోలింగ్ కేంద్రాలలో గోడలన్నీ పోటీచేస్తున్న అభ్యర్థుల ఎన్నికల వినాదాలతోను, ఎన్నికల చిహ్నాలతోను నిండిపోయాయి. తరువాత వాటిని తొలగించారు.

అభ్యర్థుల ఎన్నికల చిహ్నాలతో కాగ్లు దక్షాలలో ఓటర్లను చేరవేయడం జరిగింది. కొన్ని కేంద్రాలలో అభ్యర్థుల ఏజెంట్లు కేంద్రం సమీపంలోనే ప్రచారం చేయడం జరిగింది.

ఒంగోలులో 60 శాతం పోలింగ్

ఒంగోలు, మార్చి 6— ఒంగోలు నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అయిదుగురు అభ్యర్థులలోను ప్రధానంగా కాంగ్రెసు, కమ్యూనిస్టు అభ్యర్థుల మధ్య తీవ్రపోటీ జరిగింది.

నియోజకవర్గంలో సుమారు 60 శాతం ఓటు పోలైనాయి. ఒంగోలు పట్టంలో ముస్లిములు, వ్యాపారస్తులలో ఎక్కువ మంది కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఓటు చేశారు, ఇందిరా గాంధి ఎక్కడా కనిపించలేదు.

కందుకూరు

కందుకూరు నియోజకవర్గంలో మంత్రి శ్రీ ఎం. చెంచురామానాయుడు, శ్రీ ఎం. ఆదినారాయణరెడ్డి మధ్య తీవ్ర పోటీ జరిగింది. నియోజకవర్గంలోని ప్రతి కులంలోను చీలిక వుంది.

ఉభయ పక్షాలు ఓట్లు కొన్నాయి. ఒక్కొక్క రూపాయలు ఇచ్చుపెట్టారు. కందుకూరి పట్టణంలో ఇండిపెండెంట్ అభ్యర్థికి అధికంగా ఓట్లు పడ్డాయి. కొన్ని గ్రామాలలోను, పశ్చిమ, దక్షిణ ప్రాంతాలలోని గ్రామాలలో మంత్రికి ఆధిక్యంగా ఎక్కువ ఓట్లు పడ్డాయి. ఉభయులు గెలుపు తమదేనంటున్నారు.

పొదిలి

పొదిలి నియోజకవర్గంలో కాంగ్రెసు, ఇండిపెండెంట్, కమ్యూనిస్టు అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ జరిగింది.

ఈ నియోజకవర్గంలో 70 శాతం ఓట్లు పోలైనాయి.

నరసాపురంలో 60 శాతం పోలింగ్

నరసాపురం, మార్చి 6— నరసాపురం నియోజకవర్గంలో దాదాపు 60 శాతం ఓట్లు పోలైనాయి, ఉదయం పోలింగ్ చాలా మందకొడిగా సాగింది. మధ్యాహ్నంనుంచి వృద్ధులు, స్త్రీలు ఓటింగ్‌లో పాల్గొన్నారు.

వెంగళరావు సభలో అల్లరి

కొత్తగూడెం, మార్చి 6— మాజీ హోం మంత్రి వెంగళరావు, బూరుగుపాడు సమితిలోని నెగినేపల్లి గ్రామంలో 3 వ తేదీన ఎన్నికలసభ జరపలేకపోయారు, అయనను దూషించడమే కాకుండా, తంపు తామని కూడా బెదరించారు. సభకు హాజరైన వారు శ్రీ వెంగళరావును ఒక్కమాట కూడా మాటాడనివ్వలేదు. వెంటనే సభ చారింది వెనక్కు తిరిగి వెళ్ళిపోవలసి వచ్చింది. బయూరం, అత్తవుర గ్రామాలలో కూడా వెంగళరావుకు అడ్డదిడ్డపరిస్థితి ఎదురైంది.

కర్నూలు

కర్నూలు, మార్చి 6— ఆళ్ళగడ్డ నంద్యాల నియోజకవర్గాలలో 80, 75 శాతం పోలింగ్ జరిగినట్టు ఇక్కడకు అందిన సమాచారంబట్టి తెలుస్తున్నది. ఆళ్ళగడ్డ, నంద్యాలలో స్త్రీలు ఎక్కువగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. కర్నూలు పట్టణం 60 శాతం ఓట్లు మాత్రం పోలైనాయి. పత్తికొండ, ఎమ్మిగనూరు నియోజకవర్గాలలో 60 శాతం ఓట్లు పోలైనట్లు సమాచారం అందింది.

మధ్యంతరం ఎన్నికలలో ఓటర్ల జాబితాలలో వున్న అనేక పేర్లు కొత్త ఓటర్ల జాబితాలో లేవు. అనేక కొత్త పేర్లు చేరాయి. కర్నూలు పట్టణంలో ఓటర్లు ఓటింగ్ పట్ల అంత ఆసక్తి కనబరచలేదు.

అనేక పోలింగ్ కేంద్రాలలో అభ్యర్థుల ఏజంట్లు కూడా కనిపించలేదు.

వరంగల్లు జిల్లాలో 55 శాతం పోలింగ్

వరంగల్లు, మార్చి 6— వరంగలు జిల్లాలోని అయిదు నియోజకవర్గాలలో నిన్న ప్రశాంతంగా పోలింగ్ పూర్తిఅయింది. అవాంఛనీయసంఘటనలు జరిగినట్టు ఎక్కడా నియోజకవర్గంనుంచి వార్త లందలేదు. అన్ని నియోజకవర్గాలలోను 50 నుంచి 55 శాతం వరకు పోలింగ్ జరిగింది.

మిగిలిన నియోజకవర్గాలు అరు. జనగామ్ చెర్యాల, ములుగు, మహబూబ్, హనమకొండ, నరసంపేట నియోజకవర్గాలలో వచ్చే ఎన్నికదవ తేదీన పోలింగు జరుగుతుంది.

వరంగల్లులో ఎన్నికల వ్యతిరేక పోస్టర్లు

వరంగల్లు, మార్చి 6— ప్రజాప్రతినిధులు మమ చెప్పేవారికి ఓట్లు వేయవద్దని, వారంతా పేదవాడుకాదని, పరిపాలన ప్రభుత్వాన్ని వారు ఏర్పాటుచేయలేనన్న విషయాలుగల పెద్ద పోస్టర్లను కొంతమంది అజ్ఞాత వ్యక్తులు నిటీబస్సులకు అంటించారు. ఎన్నికలపట్ల విశ్వాసం పెట్టుకోవద్దని తుపాకి విస్ఫోటంద్వారా ప్రభుత్వాన్ని దించాలనికూడా ఆ పోస్టర్లలో వ్రాశారు.

పొన్నూరు నియోజకవర్గంలో మహిళల ముందంజ

పొన్నూరు, మార్చి 6— పొన్నూరు నియోజకవర్గంలో 46 గ్రామాలలో మొత్తం 112 పోలింగ్ కేంద్రాలలోను పురుషులతో సమానంగా స్త్రీలు కూడా ఓటింగ్‌లో పాల్గొన్నారు.

ఉదయం తొమ్మిది గంటలనుంచే పోలింగ్ చురుగుకుగా కొనసాగింది. ఘోషాస్త్రీలు పసిపిల్లలతో వచ్చి క్యూలో నిలబడ్డారు. ప్రతి పోలింగ్ కేంద్రంవద్ద స్త్రీల సంఖ్య పురుషుల సంఖ్యతో సమానంగావుంది.

కొత్తగా కనపడ్డ ఎన్నికలలో మొదటిగా ఈసారి కాంగ్రెసు నిర్ధారాలకు అంత ప్రాముఖ్యం ఇచ్చినట్టు కనిపించలేదు. మధ్య తరగతి, వెనుకబడిన తరగతులవారు ఎక్కువగా ఓటింగులో పాల్గొన్నారు.

పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. 70 శాతానికిపైగా పోలింగ్ జరిగినట్టు గ్రామాల నుంచి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

రాజమండ్రి

రాజమండ్రి నియోజకవర్గంలో సుమారు 55 నుంచి 60 శాతం ఓట్లు పోలైనట్టు అందరూ వేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో పురుషులకంటె స్త్రీ ఓటర్లు ఎక్కువగా వున్నారు.

బూరుగుపూడి

బూరుగుపూడి నియోజకవర్గంలో సుమారు 55 నుంచి 60 శాతం ఓట్లు పోలైనట్టు అనధికార వార్తలనుబట్టి తెలుస్తున్నది.

అర్. టి. సి. కృష్ణా డివిజనల్ కంట్రోలరు శ్రీ గుప్తకు వీడ్కోలు

విజయవాడ, మార్చి 6— ఆర్. టి. సి కృష్ణా డివిజనల్ కంట్రోలర్ శ్రీ జి. ప్రభాకర గుప్త విజయవాడలోని ప్రాంతీయ వర్క్‌షాపు వర్క్సు మేనేజరుగా బదిలీ అయిన సందర్భంగా విజయవాడ డిపో సూపర్వైజర్లు ఇటీవల ఇక్కడ దుర్గాభవన్ హోటలు లో జరిగిన సభలో పసుంగా వీడ్కోలు ఇచ్చారు.

సభలో విజయవాడ డిపో చీఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ షేక్ నహీరుద్దీన్ శ్రీ ప్రభాకర గుప్త పరిపాలనాదక్షతను, క్రింది ఉద్యోగులపట్ల చూపే అదరాభిమానాలను ప్రస్తావించి అయనకు అభినందనలు అందచేశారు. శ్రీ గుప్త స్థానానికి డివిజనల్ కంట్రోలర్‌గా నియమితులైన శ్రీ బి. బి. కృష్ణయ్యకు హార్దిక స్వాగతం చెప్పారు.

జగ్గయ్యపేట డిపో మేనేజరు శ్రీ ఎ. రామిరెడ్డి, శ్రీ కె. వెంకటేశ్వరరావు, శ్రీ ఎం.ఎం. అర్. మూర్తి, శ్రీ పరకరామయ్య కూడా మాటాడారు.

సభకు ఆర్. టి. సి. డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ బి. కామేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ జి. ప్రభాకరగుప్త, శ్రీ బి. బి. కృష్ణయ్య ఉపకరించిన సమాధానం చెప్పారు. విజయవాడ డిపో మేనేజరు శ్రీ వి హెచ్. రామచంద్రరావు శ్రీ జి. ప్రభాకర గుప్తకు ఉద్యోగుల తరఫున కొన్ని కానుకలు అందజేశారు. శ్రీ కె. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

విజయవాడ, మార్చి 6— కమర్షియల్ టాక్స్ ఆఫీసరు శ్రీ చిక్కాల తులసిరావు తండ్రి శ్రీ చిక్కాల సూర్యనారాయణ ఇక్కడి సత్యనారాయణపురంలో గతనెల 28 వ తేదీన మృతిచెందారు.

Printed and Published by
K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2.
Editor:
Narla Venkateswara Rao

లోకం తీరు

"పండుగ కోటా ఎనిమిది కిలోల పంచదార ఇస్తున్నారట. డబ్బులు లేవని కూర్చుంటే ఎలా? ఎనిమిదో తేదీ తరవాత ఇస్తారో, ఇవ్వరో?"

నాగార్జునసాగర్ నిర్మాణంలో ముక్త్యాలరాజా పాత్ర

ముఖ్యమంత్రి ప్రకటన ఖండన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

జగ్గయ్యపేట, మార్చి 6— స్థానిక నిజాం సహకార పరపతి సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ధూళిపాళ వెంకటేశ్వరరావు నేడొక ప్రకటనచేస్తూ ఈ కింది విధంగా తెలియజేశారు:

"ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు గతనెల 28 వ తేదీన జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ, ముక్త్యాల రాజా నాగార్జునసాగరు గురించి ఏమీ చేయలేదని, ప్రభుత్వంవారే చేపట్టినట్లు అన్నారు.

1957 అక్టోబరు 27 వ తేదీ "ఆంధ్రపత్రిక" నాలుగవ పేజీ ఎడమ కాలంలో ముక్త్యాల రాజా నాగార్జునసాగరు విషయంలో చేసిన కృషిని గురించి అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వెలబుచ్చిన ప్రశంసలను ఈ కింద ఉదహరిస్తున్నాను, ముఖ్యమంత్రికి అదే జవాబు కాగలదని ఆశిస్తున్నాను:

"ఎందరో దక్షిణ ధనం వున్న భాగ్యవంతులు వున్నారు. ఇటి సత్కార్యానికి పూనుకొనే వితరణ ముక్త్యాల రాజాగారికి కలగడం ప్రశంసనీయం. ముక్త్యాల రాజాగారి కార్యదీక్ష, పట్టుదల, సామర్థ్యం నాకు ఇదివరకే తెలుసు, నందికొండ ప్రాజెక్టు నిర్మాణంలో ప్రకాశపురాయాన్ని దేశమంతటికి తెలిపే ప్రాజెక్టు స్థలాన్ని ఇంజనీర్లకు తెలపడానికి కొండలలో, దొంకలలో దార్లను ఏర్పరిచి ఎంతో సేవచేశారు.

"రాజకీయాలలో వున్న మాకు ముక్త్యాల రాజా నందికొండకు దారిచూపారు. హైదరాబాద్ ప్రభుత్వం కొంత ఎరకోదన జరిపి, కాగితాలను సిద్ధంచేశారు, కృష్ణా పెన్నారు ప్రాజెక్టుకన్నా నందికొండ ప్రాజెక్టు అవసరాన్ని తెలుపుతూ రాజాగారు విషయాన్ని వెలరించి ఉపకారం చేశారు. సమస్త రాష్ట్రంలో వుండిన మనకు రాజాగారు ఎంతో కృషిచేసి కనువిప్పు కలిగించారు. వారు అప్పుడు చేసిన కృషిని ఆంధ్రదేశం ఎన్నటికి మరచిపోలేదు. వారు ఆరంభంలో చేసిన కృషి అభినందించే భాగ్యం నా గ్రామంలోనే దొరికినందుకు సంతోషిస్తున్నాను."

ఇండిపెండెంటుకు ప్రచారం

జగ్గయ్యపేట, మార్చి 6— మోగలు, పల్లెగిరి, గోళ్ళమూడి, తొన్నలగడ్డి గ్రామాలలో వ్యాపారులు జరిపి జగ్గయ్యపేట నియోజకవర్గం ఇండిపెండెంటు అభ్యర్థి ముక్త్యాల రాజా శ్రీ వి. ఆర్. జి. కె. ఎం ప్రసాద్‌కు ఓట్లు ఇచ్చి గెలిపించవలసినదిగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

జగ్గయ్యపేట రెండవ వార్డు సీతారాంపురంలో యువజనసంఘంవారి ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన సభలో శ్రీయుతులు సామినేని విశ్వనాథం, ఎర్రగుంట పాపారావు, కొడాలి నాగేశ్వరరావు, ఇంటూరి సూర్యయ్య, కొండవు రాధాకృష్ణమూర్తి ప్రసంగిస్తూ, జగ్గయ్యపేట నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ వి.ఆర్ జి. కె ఎం. ప్రసాద్‌కు ఓట్లు ఇప్పించి గెలిపించవలసినదిగా కోరారు.

భారతీయ జనసంఘం మండల కమిటీ జగ్గయ్యపేటవారు విజ్ఞప్తి పత్రాలను పంచిపెడుతూ, జగ్గయ్యపేట నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థి ముక్త్యాల రాజా శ్రీ వి. ఆర్. కె. ప్రసాద్‌కు ఓట్లు ఇచ్చి గెలిపించవలసినదిగా కోరారు.

ముక్త్యాల రాజా భార్య శ్రీమతి వాకిరెడ్డి రాజ్యలక్ష్మమ్మ మరికొందరు మహిళామండలి సభ్యులు కలసి లింగాల, వత్సవాయి తదితర గ్రామాలలోని స్త్రీల ఓట్లను కలబుకొని జగ్గయ్యపేట ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ వి. ఆర్. జి. కె. ఎం. ప్రసాద్‌కు ఓట్లు ఇప్పించి గెలిపించవలసినదిగా విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెసు ప్రచారం

వెంకటాపురం, పొన్నవరం, కన్నెవీడు, పోలంపల్లి, పెంపేలవారిగూడెం, దద్దాలు పల్లి, వత్సవాయి, లింగాల, బోడంపల్లి, నబాబుపేట గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం శ్రీయుతులు అప్పికట్ల జోసఫ్, పెద్దు వెంకటసుబ్బయ్య, వి. ఎం. టాగూర్, వాకిరెడ్డి మంజుశ్రీ, కళ్యాణం వీరభద్రయ్య పయ్యాడ గఫూర్, కాకాని వెంకటసుబ్బయ్య తదితర ప్రముఖులు పర్యటించి జగ్గయ్యపేట నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రేదాల బుచ్చిరామశేషయ్య శ్రేష్ఠిని గెలిపించవలసినదిగా కోరారు.

శ్రీ అప్పికట్ల జోసఫ్, శ్రీ ఎం. విజయరావు అన్నవరం, షేరుమహమ్మద్ పేట హరిజనవాడలలో పర్యటించి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ శ్రేష్ఠిగారికి ఓట్లు ఇప్పించి గెలిపించవలసినదిగా కోరారు.

పోలింగ్ జరగవలసిన ప్రదేశాలలో వివిధ పక్షాల ప్రచారం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బాపట్ల, మార్చి 6— క్రైస్తవుల హక్కులను కాపాడటంలేగిన పంస్థ కాంగ్రెస్ ఒక్కటేనని రాష్ట్ర మంత్రి శ్రీ దేవానందరావు ఇక్కడ జరిగిన పబ్లిక్ క్రైస్తవుల సభలో అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రణాళికా పథకాలు జయప్రదంగా అమలుజరగడానికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వుండడం అవసరం అని, అప్పుడే కేంద్రం రాష్ట్ర అవసరాలను గమనిస్తుందని అన్నారు.

త్రివర్ణ పతాకం వల్ల మనకు స్వారాజ్యం లభించింది. రాష్ట్రం కోరిన ప్రతి కోరికను శ్రీమతి ఇందిరా గాంధి ఇంతవరకు మన్నించడమేకాక కావలసిన సహాయం చేస్తునే వున్నారని మంత్రి చెప్పారు.

కేంద్ర ప్రభుత్వాన్ని, శ్రీమతి ఇందిరా గాంధిని బలపరిచే ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటుకావాలని అన్నారు.

క్రైస్తవుల తరఫున ఇంతవరకు ఏ పార్టీ కూడా మంత్రి కాలేదని, ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలలో పోటికి ఏకగ్రీవంగా క్రైస్తవులను కాంగ్రెస్ అభ్యర్థులుగా నిర్ణయించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. అభ్యర్థుగా క్రైస్తవ సంఘాలకు గుర్తింపు లభించిందన్నారు.

ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను బలపరచి పార్టీకి విజయం చేకూర్చాలని మంత్రి శ్రీ దేవానందరావు క్రైస్తవులకు విజ్ఞప్తి చేశారు.

తొలుత ఇక్కడ సముదతీరానవున్న క్రైస్తవుల గ్రామం పేరాలపాడులో జాతీయ స్థానిక క్రైస్తవులను ఉద్దేశించి ప్రసంగించ వీయకుండా కొందరు ప్రాగడోతులు అడ్డు తగిలిన సంఘటన గురించి మంత్రి ప్రస్తావించి, తోటి క్రైస్తవ సోదరులు తన పట్ల అవలంబించిన వైఖరి తనకు తీరని బాధ కలిగిస్తున్నదని అన్నారు. దుష్ప్రచార ప్రభావానికి లోనై పెద్దమార్గం పట్టవద్దని ఆయన క్రైస్తవులను కోరారు.

మంత్రి శ్రీ దేవానందరావుకు పేరాలి పాడు, పేరాలి గ్రామాలలో పబ్లిక్ మాట్లాడడానికిగాని, స్థానిక క్రైస్తవులను కలవకుండా వారితో సంప్రతింపులు జరపడానికి కాని వీలుకలగలేదు.

వికిందరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దుర్గయ్య, రాష్ట్ర క్రిస్టియన్ లిబ్రేటరీ సొసైటీ అధ్యక్షులు శ్రీ దేవిడ్ మంత్రి వెంట వున్నారు.

బాపట్లలో జరిగిన క్రైస్తవుల సభలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కోన ప్రభాకరరావు, శ్రీ పి. ఆశీర్వాదం కూడా ప్రసంగించారు.

సభకు బాపట్ల మునిసిపల్ చైర్మన్ శ్రీ యడవల్లి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

బాపట్లలో వివిధ వాహనాలఊరేగింపు

ఇండిపెండెంట్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం సందర్భంగా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బాపట్ల, మార్చి 6— బాపట్ల నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ మువ్వలనేని శేషగిరిరావును బలపరుస్తున్నవారు మొన్న ఇక్కడ వివిధ వాహనాలతో పెద్ద ఊరేగింపు జరిపారు. ఈ ఊరేగింపు 86 ట్రాక్టర్లు, 25 లారీలు, 41 మోటారు సైకిళ్ళను ఎదుటందు 28మన్న కాగ్లు జీపులు 18మోటారు సైకిళ్ళు మోటారు బస్సులు, 315 సైకిల్ రిక్షాలు, పెక్కు సైకిళ్ళు ఉపయోగించారు. ఈ ఊరేగింపు రెండు మైళ్ళ పొడవున వున్నది. ఊరేగింపు ప్రదర్శనంలో పాల్గొన్న 15 వేలమంది ఊరు అంతా చుట్టి రావడానికి ఎనుగు గంటలు పట్టింది, బాపట్ల చరిత్రలో ఇంతవరకు ఇంత పెద్ద ఊరేగింపు జరుగలేదు.

సామర్లకోటలో బాల బాలికల సభ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, మార్చి 6— వచ్చే సాధారణ ఎన్నికలలో తమ తల్లిదండ్రులు, జాతి మూర్తులకు మొదట్లో వారి ఓట్లను ఏ అభ్యర్థికివేస్తే మంచిదో నిర్ణయించి తమ కుటుంబంలో, ఇదుగుపొరుగు కుటుంబాలలోని పెద్దలకు సలహా ఇచ్చేందుకు తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురం నియోజకవర్గానికి చెందిన సామర్లకోటలోని కొందరు బాల బాలికలు మొన్న ప్రత్యేక సభను ఏర్పాటు చేసుకొన్నారు.

వీరు జరిపినరహస్య ఓటింగులో నూటికి 90 మందివరకు కాంగ్రెసు అభ్యర్థి శ్రీకొండవల్లి కృష్ణయ్యకు బలపరుస్తూ ఓటు చేయడంతో మెజారిటీ నిర్ణయంప్రకారం మిగిలిన బాలలుకూడా కాంగ్రెసు అభ్యర్థికే తమ విజయాన్ని చేకూర్చాలని తమ పెద్దలకు సలహా ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

నియోజకవర్గం స్థితి

పెద్దాపురం, సామర్లకోట పురపాలక సంఘ జంట పట్టణాలతోపాటు, మరి 32 గ్రామాలలో ప్రస్తుతం 87,644 మంది ఓటర్లు ఈ నియోజకవర్గంలో వున్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పెద్దాపురం నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసరు, సబ్ డివిజనల్ మెజిస్ట్రేటు ఆర్. డి. ఓ. శ్రీ జె. ఎస్. రాజేంద్రరావు మొత్తం నియోజకవర్గంలోని 87,644మంది ఓటర్లు తాపీగా తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు 95 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సామర్లకోటలోని 19 863 మంది ఓటర్లకోసం 19 పోలింగు కేంద్రాలను, పెద్దాపురంలోని 16 237 మంది ఓటర్లకోసం 16 పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేయగా మిగిలిన 32 గ్రామాలలోని ఓటర్ల కోసం 60పోలింగ్ కేంద్రాలు వెలకొల్పారు.

మొత్తం ఓటర్లలో స్త్రీలసంఖ్య హెచ్చుగా వున్నది

1967 అసెంబ్లీ ఎన్నికలలో శ్రీ వుండవల్లి నారాయణమూర్తి ఇక్కడ గెలుపొందారు.

ఈ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొండవల్లి కృష్ణమూర్తి విజయలక్ష్మిని చేపడే అవకాశాలు హెచ్చుగా వున్నాయని తెలుస్తున్నది.

1967 లో మొత్తం ఓటర్లు 78 779మంది లోను 56,533 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొగా, అయిదుగురుఅభ్యర్థులు ఆ ఓట్లను పంచుకొన్నారు. వారిలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ వుండవల్లి నారాయణమూర్తి 23 17. ఓట్లను సంపాదించి గెలుపొందారు. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొండవల్లి కృష్ణమూర్తి 21 470 ఓట్లు సంపాదించి 2 304 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ పమయం వీరరాజు 9 423; అతివాద కమ్యూనిస్టుఅభ్యర్థి శ్రీ మోటూరి సోమదాస్యాలు 2 370; స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ అల్లక చినవీరభద్రుడు 1 090 ఓటు సంపాదించారు 2 231 ఓట్లు మురిగిపోయాయి.

అనారు శ్రీ కొండవల్లి కృష్ణమూర్తితో పోటీ చేసి 9 423 ఓటు సంపాదించిన శ్రీ పమయం వీరరాజు; స్వతంత్రపార్టీ తరపున పోటీచేసి 1 090 ఓట్లు సంపాదించిన శ్రీ అల్లక చినవీరభద్రుడు. అతివాద కమ్యూనిస్టుపార్టీ తరపున పోటీచేసి 2 370 ఓట్లు సంపాదించిన శ్రీ మోటూరి సోమదాస్యాలు అనుయాయులు ఈరాడు శ్రీ కృష్ణమూర్తి విజయానికి అహర్నిశలు శ్రమిస్తున్న కృషి పట్ల సంతృప్తి నొందారు.

అనారు శ్రీ వుండవల్లి నారాయణమూర్తి విజయానికి ఎన్నికల ప్రచార బాధ్యతను పూర్తిగా వహించి, ఎన్నికల ప్రచార సంచాలకులుగా ఎనిచేసిన సామర్లకోట డి.ఎస్.ఎ. కంపెనీ వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ తిప్పంపూడి సత్యరాజు, ప్రముఖ కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు శ్రీ రెయ్యి జోయిస్, ప్రభృతులు శ్రీ నారాయణమూర్తితో స్నేహపూర్వకంగా ప్రవర్తించుకోవడమేకాక, ఆ పార్టికి రాజీనామా చేసి ఈ నాడు శ్రీ కొండవల్లి కృష్ణమూర్తి విజయానికి కృషి చేస్తున్నారు.

తూర్పు గోదావరి జిల్లా పాత కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ ఏటి పద్మరాజు సామర్లకోటలోను, పెద్దాపురం మునిసిపల్ కౌన్సిలర్ చైర్మన్ శ్రీ ముప్పన రామారావు పెద్దాపురంలోను 'ఇంటింట' కాంగ్రెసు అభ్యర్థి విజయానికై ప్రచారం చేయడం శ్రీ కొండవల్లి కృష్ణమూర్తి విజయానికి గీటురాయిగా అభివర్ణిస్తున్నారు.

శ్రీ కాకానికి అనుకూలంగా కనుమూరు ప్రముఖుల ప్రచారం

ఉయ్యూరు, మార్చి 6— ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నంగారిని ఇంపరిచి, గెలిపించవలసిన దిగా కనుమూరు ఎందాయతి సర్పంచ్ శ్రీ వెల్లంకి హనుమంతరావు, ఉపసర్పంచ్ శ్రీ బొంబలపాటి లీలాకృష్ణారావు విస్తారంగా కృషి చేస్తున్నారు.

కనుమూరు గ్రామం ఈ నియోజకవర్గంలోనిది కానప్పటికి ఈ గ్రామం ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఇదివరకు ఈ గ్రామంలో కాకానికి వ్యతిరేకత వుండేది. వీరిద్దరు కాకానిని గెలిపించుకోవలసిన అవశ్యకతను గ్రామాలలో తెలియజేస్తున్నారు. వారిద్దరు వైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ఆదేశానుసారం పనిచేస్తున్నారు.

కనుమూరు గ్రామం ఈ నియోజకవర్గంలోనిది కనుక ఈ గ్రామం ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఇదివరకు ఈ గ్రామంలో కాకానికి వ్యతిరేకత వుండేది. వీరిద్దరు కాకానిని గెలిపించుకోవలసిన అవశ్యకతను గ్రామాలలో తెలియజేస్తున్నారు. వారిద్దరు వైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ఆదేశానుసారం పనిచేస్తున్నారు.

కనుమూరు గ్రామం ఈ నియోజకవర్గంలోనిది కనుక ఈ గ్రామం ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఇదివరకు ఈ గ్రామంలో కాకానికి వ్యతిరేకత వుండేది. వీరిద్దరు కాకానిని గెలిపించుకోవలసిన అవశ్యకతను గ్రామాలలో తెలియజేస్తున్నారు. వారిద్దరు వైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ఆదేశానుసారం పనిచేస్తున్నారు.

సోమవారం తేదీ తరవాత ఇస్తారో, ఇవ్వరో?

గెలుపిలవలసినదిగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ఉత్సవాన్ని కాంగ్రెసు నాయకులు, ప్రస్తుత శాసనసభ్యులు శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ ఈపూరు కుమారస్వామిరెడ్డి, శ్రీ జనార్దన రెడ్డి, సమితి అధ్యక్షులు శ్రీ గోపాలరెడ్డి స్థానిక కాంగ్రెసు నలంటిస్థి ఏర్పాటుచేశారు.

ఆకివీడులో ఇండిపెండెంటు ఊరేగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఆకివీడు, మార్చి 6— ఉండి అసెంబ్లీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా శ్రీ పి.వి.ఎస్. తిమ్మరాజు విజయాన్ని కాంక్షిస్తూ మొన్న పెద్ద ఎన్నికల ఊరేగింపు జరిగినది. ఆకివీడునుంచి పదిమైళ్ళ పొడవున జరిగిన ఈ ఊరేగింపులో సుమారు 600 ట్రాక్టర్లు, పంద మోటారు సైకిళ్ళు వంద టాక్సీలు, 20 లారీలు రాత్రిలో పాల్గొన్నవాయి. సుమారు 20 వేల మంది ప్రజలు పాల్గొన్నారు. ఎక్కువగా హ

కె. కొండయ్య, M. Sc.
Lecturer in Geology
Govt. Arts College,
CUDDAPAH.

25-2-72న కడపలో స్వరస్థులైన పెద్దకర్మ 10-3-72న గుంటూరు తాలూకా, రావిపాడు గ్రామములో జరుపబడును.



టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఇంటిగ్రేటెడ్ మిల్లు ప్రాజెక్ట్, విజయవాడ

పురియగా మిగత తీసిన పాలు ఈ దిగువ వేర్కొన్న పాలశీతల కేంద్రముల నుండి కొనుగోలు చేయుటకు సీలు వేసిన టెండరు 14.3.72 వ తేదీన తెరువబడును.

నెం.	పాలశీతల కేంద్రము	టెండర్లు చెల్లింపవలసిన ఎర్నెస్టు మనీ డిపాజిటు	సెక్యూరిటీ డిపాజిటు
1	గుడివాడ	రు. 300/-	రు. 500/-

సెక్యూరిటీ డిపాజిట్లు టెండరు అంగీకరించువారు మాత్రమే చెల్లించాలి.

టెండరు వివరములు. అమ్మబడు చివరితేదీ 13-3-72 సా॥ 4 గం॥ వరకు తీసుకొనబడు గడువు 14-3-72 సా॥ 2 గం॥ వరకు తెరియబడు తేదీ 14-3-72 సా॥ 3 గం॥లకు

టెండరు ఫారములు రు. 1-00 పైసలకు ప్లాంటు మేనేజరు, పాలపొడి కర్మాగారము, విజయవాడ-1 వారి కార్యాలయము వద్దనుండి పొందవలెను.

ఇండియన్ ఎయిర్ ఫోర్సులో రిక్రూట్ మెంట్

టెక్నికల్ / నాన్ టెక్నికల్ ట్రేడ్‌లలో ఎయిర్‌మన్‌గా తగిన అభ్యర్థులను ఎన్నుకొనుటకు రిక్రూట్ మెంటు ప్రోగ్రాం దిగువ పేర్కొనిన ప్రకారము జరుగును.

తేదీ	కాలము	పేరు మరియు ఇంటర్వ్యూ జరుగు చోటు
14-3-72 సోమవారం	08-00 గం.	ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి ఆఫీసు, విశాఖపట్టణం (ఆం. ప్ర.)

అర్హతలు : (ఎ) ఆంధ్రప్రదేశ్ కుమాత్రమే చెందివుండాలి. (బి) టెస్టింగ్ తేదీ నాటికి 16-1/2 సం॥ల వయస్సు కల్గివుండాలి. (1.10.52 ముందుగా మరియు 14.3.56 తర్వాత జన్మించిన అభ్యర్థులు అనర్హులు.) (సి) విద్యార్హతలు : మెట్రిక్ లేదా సమానమైనది. టెక్నికల్ ట్రేడ్‌లకు ఫిజిక్స్ కెమిస్ట్రీ, లెక్కలు ఎలెక్టివ్ సబ్జెక్టులై వుండివుండాలి. న్యూడ్ జీతము పమా పి అయిన తర్వాత ఎయిర్ ఫోర్సులో ట్రేడ్‌కు సంబంధించి శిక్షణ పొందినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఇంగ్లీషులో బాగా మాట్లాడడం, వ్రాయడం అన్ని ట్రేడ్‌లకు ముఖ్యం.

కనీస శారీరక స్థితి :

(ఎ) ఎత్తు 152.40 సెం. మీ. (5') ఎం. టి. డి. ట్రేడ్ 163 సెం. మి. (5'-5") టి. టి. ఐ మరియు ఐ ఎ. ఎఫ్. / పోలీసు 167.64 సెం. మీ. (5'-6")

(బి) బరువు: 47.67 కి. గ్రా. (105పౌ.) (సి) ఛాతి : 76.20 సెం.మీ. (30") గాలి పీల్చినపుడు 81.28 సెం.మీ. (32"). చూపు, వినికిడి మరియు మామూలు ఆరోగ్యము సరియైనస్థితిలో వుండాలి. చెవులు ఎరికుత్రంగా వుండాలి.

జీతము & అలవెన్స్ :

శిక్షణ కాలములో	శిక్షణ తర్వాత
ఉచిత ఆహారము, వసతి, దుస్తులు, వగైరాలతో (గ్రూప్‌పై ఆధారపడి) స్టైపండ్, అలవెన్సులు నెలకు రు. 129/- మరియు రు. 133/-ల మధ్య.	ఉచిత ఆహారము, వసతి, దుస్తుల వగైరాలతో (గ్రూప్‌పై ఆధారపడి) బేసిక్ జీతము మరియు అలవెన్సులు నెలకు రు. 133/- మరియు రు. 209/-ల మధ్య.

సర్వీసు షరతులు, నిబంధనలు : 55 సంవత్సరముల వరకు పొడిగింపబడునట్లు 6 సంవత్సరముల రిజర్వుసర్వీసుతో 15 సంవత్సరములు రెగ్యులర్ సర్వీసు. వెలపు సౌకర్యాలు. ఉచిత రైల్వే వారంటు మరియు ఇతర ప్రయాణ కన్సెషనలతో సర్వీసు నమునరించి 60 రోజులు వాంవత్సరిక మరియు 30 రోజులు కాజువల్ సెలవులు.

కావలసిన సర్టిఫికెట్లు : (ఎ) ఒరిజినల్ బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ (మెట్రిక్/ఎస్. ఎస్. ఎల్. సి./హెచ్. ఎస్. సి.) సర్టిఫికెటు మరియు మార్కులషీటు/మెమొరాండం ఆఫ్ మార్క్సు. (ట్రాన్సుఫర్ సర్టిఫికెట్ అంగీకరింపబడదు).

(బి) గత ఆరు మాసములలో గెజిటెడ్ ఆఫీసరు / హెడ్మాస్టరు / ప్రిన్సిపాలు చే సంతకముచేయబడిన నడవడిక సర్టిఫికెట్టు.

(సి) ఆంధ్రప్రదేశ్ కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు దిగువ సర్టిఫికెట్లు దాఖలుచేయాలి. (I) తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్నట్లయితే వారు పనిచేసే ఆఫీసు/యూనిట్ అధికారినుంచి తత్సంబంధమైన సర్టిఫికెట్టు. (II) శాశ్వతంగా ఆంధ్రప్రదేశ్‌లో నివసించినట్లు పట్టణాన్ మేజిస్ట్రేట్ నుంచి తత్సంబంధమైన సర్టిఫికెట్టు.

నోటు : పై తెల్పిన సర్టిఫికెట్లు ఒరిజినల్‌లో దాఖలుచేయకున్నచో అభ్యర్థులు పోస్టులకు హాజరగుటకు అనుమతింపబడరు. ఒకసారి హాజరై నెలకొని అభ్యర్థులు దివరి పోస్టు తేదీనుంచి మూడు నెలలు పూర్తిఅయిన తర్వాతనే తిరిగి హాజరుకావచ్చును.

పెలక్షను : అభ్యర్థి సామర్థ్యతి, అభిరుచిపై ఆధారపడి టెక్నికల్, నాన్ టెక్నికల్ ట్రేడ్‌లలో సెలక్షను జరుగును. రిక్రూటింగ్ ఆఫీసులో నిర్వహింపబడు వివిధ టెస్టులలో అతను చూపిన నైపుణ్యాన్నిబట్టి ఇది క్రోడీకరింపబడును. రిక్రూటింగ్ ప్రదేశములో ఆప్రోప్రియేట్ టెస్టులు మరియు మెడికల్ పరీక్షలు ఎనిమిదిరోజుల నుంచి పది రోజులపాటు కొనసాగింపబడును. పరీక్షలు వ్రాయడానికి పెన్నులు, పెన్సిళ్లు (రెండూను) తెచ్చుకోవాలి. లంచ్/టిఫిన్ కూడ తెచ్చుకోవాలి. భోజన వసతి ఏర్పాట్లు స్వయంగా చూచుకోవాలి. మొదటిరోజున అంగీకరింపబడిన అభ్యర్థి మాత్రమే ఆ తర్వాత రోజులలో టెస్టుచేయబడును.

davp 682 (555) / 71.

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు
నెం. B/W 132/1/1/72-73 తేదీ 2-2-72
సవరణ నెం. I.

విజయవాడ డివిజన్‌లో 1-4-72 తేదీ నుంచి 31-3-73 వరకు గల కాలములో ½" సైజుకు తక్కువ కల కోరియాపిన్ మరియు పిండెర్స్ కొనుగోలు చేయుట మరియు తినివేయుటకు టెండర్లు.

పైన పేర్కొన్న టెండర్లకు సంబంధించిన తేదీలు దిగువ విధంగా వాయిదా వేయబడినవి:

పోస్టుద్వారా టెండరు ఫారములు పంపుటకు ఆఖరు తేదీ	25-3-1972
స్వయంగా టెండరు ఫారములు ఇచ్చుటకు ఆఖరు తేదీ	28-3-1972 గం. 17-00
ఎర్నెస్టుమనీ చెల్లించుటకు ఆఖరు తేదీ	29-3-1972 గం. 15-00
టెండర్లు దాఖలుచేయుటకు ఆఖరు తేదీ	30-3-1972 గం. 15.00
టెండర్లు తెరచుటకు తేదీ మరియు సైము	30-3-1972 గం. 15-30

ఇతర నిబంధనలు షరతులలో మార్పు లేదు.

డివిజనల్ సూపరింటెండెంట్,
విజయవాడ.

PUB 519/71-72.

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు నెం. 225
సవరణ నెం. I

దిగువ తెలియపర్చబడిన పనులకు సంబంధించి టెండర్లు తెరచు తేదీ, టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేదీ, ఎర్నెస్టుమనీ చెల్లించుటకు ఆఖరు తేదీ మరియు టెండరు ఫారములు కొనుగోలుచేయుటకు ఆఖరు తేదీ దిగువ విధంగా మార్పుచేయబడినవి తత్సంబంధమైనవారందరికీ యిందుమూలంగా తెలియపరచడమైనది.

(1) విజయవాడ-సాప్ క్వార్టర్లు నిర్మించుట-రైలు ii (రెండు అంతస్తులరైలు) సత్యనారాయణపురం రైల్వే కాలనీవద్ద

(i) ఫౌండేషన్స్‌తోపాటు గ్రౌండ్ ఫ్లోర్ 6 యూనిట్లు,

(ii) ఫౌండేషను కాకుండా 24 యూనిట్లు (ప్రతి బ్లాకు 12 యూనిట్లతో రెండు బ్లాకులు. ప్రతి బ్లాకు 6 యూనిట్లతో గ్రౌండ్ ఫ్లోర్‌లోను మరియు ఎక్స్టా ఫ్లోర్‌లో 6 యూనిట్లు)

(iii) పని పూర్తి చేయుటలో వివిధ స్టేజీలలో 216 యూనిట్లలో రెసిడ్యుల్ పనులు.

పోస్టుద్వారా టెండరుఫారములు పంపుటకు ఆఖరు తేదీ 19-3-72.

స్వయంగా టెండరు ఫారములు ఇచ్చుటకు ఆఖరు తేదీ: 22.3.72. గం 17.00లు.

ఎర్నెస్టుమనీ చెల్లించుటకు ఆఖరు తేదీ : 24-3-72 గం. 15.00లు.

టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేదీ ; 25-3-72 గం. 15-00లు.

టెండర్లు తెరచుటకు ఆఖరు తేదీ మరియు సైము 25-3-72 గం. 15.30లు.

నోటు: ఇతర నిబంధనలు, షరతులలో మార్పులేదు.

డివిజనల్ సూపరింటెండెంట్,
విజయవాడ.

PUB 4/1/19 (520)

ఆంధ్ర యూనివర్శిటీ
నోటిఫికేషన్

1. 1971 సెప్టెంబరులో జరిగిన మెట్రిక్యులేషన్ మరియు ప్రీ-యూనివర్శిటీ పరీక్షలు పాసైన అభ్యర్థులయొక్క పాస్ సర్టిఫికెట్ల కొరకు దరఖాస్తులు పెట్టుకొనుటకు 18-4-1972 ఆఖరు తేదీ అయివున్నది. పాస్ సర్టిఫికెట్ కొరకు పెట్టుకొనే ప్రతి దరఖాస్తు నరియైన గుర్తింపు సర్టిఫికెట్ మరియు ఫీజుగా రు.5/-లను చలానాతో జతపరచియుండాలి. నిర్ణీత ఫారములోవున్న గుర్తింపు సర్టిఫికెట్లు లేకుండా అభ్యర్థులచే సంపబడు దరఖాస్తులు అంగీకరింపబడవు. పై తెలిపిన తేదీ తర్వాత అభ్యర్థులు వారి పాస్ సర్టిఫికెట్ల కొరకు దరఖాస్తు చేసినయెడల ప్రతి దానికి రు. 10/-లు ఫీజు చెల్లింపవలసియున్నది. అభ్యర్థులు పై ఫీజు మనీఆర్డరు ద్వారా చెల్లింపవలసినచో సొమ్ము ఈ ఆఫీసుకు 18-4-1972 తేదీలోటికి లేదా అంతకుముందు చేరునటు పంపాలి, సర్టిఫికెట్లు ఆగను 15 తర్వాత అభ్యర్థులు తెలియపరిచిన చిరునామాలకు పంపబడును. అందుచేత, పాస్ సర్టిఫికెట్లకొరకు దరఖాస్తుల పెట్టుకొనే అభ్యర్థులు, వారి దరఖాస్తులలో వారి పూర్తి చిరునామా పెరతిరాలలో తెలుపవలయును.

11. అభ్యర్థులయొక్క దరఖాస్తులతోపాటు, అభ్యర్థులకు సర్టిఫికెట్లు పంపవలసిన అడ్రసు వ్రాయబడి, రు 1-25 పోస్టేజి స్టాంపులు అంటింపబడిన కవరు (9"×4") జతపరచి పంపాలి అభ్యర్థులు వారి దరఖాస్తులు యూనివర్శిటీ ఆఫీసుకు చేసినట్లుగా ధృవపరచుకొనేందుకుగాను వారి దరఖాస్తులు రిజిస్టర్డు పోస్టు అక్నాలెడ్జిమెంటు ద్వారా పంపాలి

బై ఆర్డరు

యూనివర్శిటీ ఆఫీసు
వాల్తేరు
18-2-1972

(ఎం. గోపాలకృష్ణారెడ్డి)
రిజిస్ట్రార్.

తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

దిగువ తెలియపర్చబడిన పనులు కంట్రాక్టు పద్ధతిపై లేబర్ ధార్లకు సంబంధించిన ఎక్కిగాను సీలువేసిన టెండర్లు అనుభవముగల స్థపతీలు (Stapathies) నుండి దిగువ సంతకముదాడనికి 28-3-1972 తేదీ సాయంత్రం గం 4-00 లకు లేదా అంతకుపూర్వం చేయునట్లు కోరబడుచున్నవి. ఎంపిలయొక్క విలువ రు. 1,02,000/- టెండర్లు ఎర్నెస్టుమనీ డిపాజిట్ రు.5000/- (అయిదువేల రూపాయలు మాత్రము) లతో జతపరచి వుండవలయును. టెండరు దారు పూర్తి రాగి నగిషీపని, బంగారమును గోల్డు లీఫ్‌గా మార్చుపని, గోల్డు మలాము ధార్జీలు మరియు ఫైనల్ ఫిట్టింగ్ పెయింటింగ్ వగైరా లేబరు ధార్జీలకు సంబంధించి రేట్లు తెలుపవలయును. దేవాలయాలలో జరుపవలసిన పనులు చేయుటకు పూర్వానుభవము వున్నట్లుకూడా చూపవలయును. ప్రతిరోజు 20 మంది నైపుణ్యములు గల కారీగరులకు తక్కువకాకుండా పనిచేయిస్తూ దిగువనగల మూడు మాసముల కాలములో పూర్తిచేయవలయును.

1. తిరుమల దేవాలయములోని బంగారు వాకిలి ముఖమంటపం మధ్యలో బంగారపు గిల్టింగ్ పనిలో రాగితో 4 స్తంభములు చేయుట,

1. రాగి నగిషీ పనికి కిలోగ్రాము ఒకటికి లేబరు ధార్జీలు
2. 35 గ్రాముల బంగారమును బంగారపు ఆకులుగా మార్చుటకు లేబరు ధార్జీలు
3. 10 గ్రాములకు బంగారు మలాము ధార్జీలు
4. మొత్తముమీద ఫైనల్ ఫిటింగ్ ధార్జీలు
5. రాగి పనిలో కిలోగ్రాము ఒక్కింటికి రద్దు
6. 35 గ్రాముల బంగారమును బంగారపు ఆకులుగా మార్చుటలో వచ్చు రద్దు.

ఇతర వివరములు జ్యూయలరీ స్పెషల్ ఆఫీసరు మండి ఆఫీసు పనిచేయు గంటలలో పొందవచ్చును.

(సం) ఎం. చంద్రమౌళిరెడ్డి
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.

తిరుపతి,
24.2.1972.

ఆకాశవాణి

బుధవారం, మార్చి 8

విజయవాడ (357.1 మీటర్లు)

ఉ॥ 6.55 వికల కిగేయాలు 7.15 అలం కోటేశ్వరరావు గోటువాద్యం 8.20 హైదరాబాదవలె. మా॥ 11.45 ఉన్నత పాఠశాలలకు, 12.50 చిత్రతరంగిణి. 1.20 చిత్రతరంగిణి. 1.30 మహిళా సమాజం, 12.10 అల్లం కోటేశ్వరరావు గోటువాద్యం, సా॥ 5.30 జి రామమూర్తి శాస్త్రి 6.15 లలితసంగీతం: మహమ్మద్ సలాయుద్దీన్ 6.30 మధువన్, 6.45 తెలుగుబాట. 7.45 నాటిక (హైదరాబాదీ నుంచి రిలే) 8.15 లలిత సంగీతం. 8.30 యువభారతి, 9.15 ఉభయకుశలోపరి. 9.45 వ్రాడికో సుగం సంగీత్. 10.00 జి. రామమూర్తిశాస్త్రి

హైదరాబాద్-ఎ (405.4 మీ)

ఉ॥ 6.45 గానసుధ: ఎం. డి. రామనాథన్ 6.55 పాడి-పంట 7.15 మండా పావనీదేవి. 8.20 వీణ, వయోలిన్: ఎం. జె రావు. పి. కుప్పుస్వామి. మా॥ 11.45 ఉన్నత పాఠశాలలకు 12.05చిత్రసీమ, 1.10 వీణ వయోలిన్: ఎం. జె. రావు పి. కుప్పుస్వామి, 2.10 చిత్రసీమ, సా॥ 5.30 కిషయవాడ వలె. 6.30 గ్రామసీమలు.7.15 ఇలువాకిలి, 7.30 చిత్రసీమ 7.45 మాధురినాటిక 8.15 మండా పావనీదేవి. 9.15 చిత్రసీమ 9.45 మళ్ళీ విందాం.

హైదరాబాద్-బి (217.4 మీ)

ఉ॥ 6.40 ఈశ్వర అల్లా తేరేనాం, 7.05 యూనివర్శిటీ ఆఫ్ ది ఎయిర్, 7.35 హిందుస్థానీ సంగీతం. 8.00 కర్ణాటక సంగీతం. 8.20 చిత్రసీమ 8.35 ఫిల్మిగానే, మా॥ 2.00 జె. ఎం. డొమింగో: వయోలిన్, 2.20 ఫిల్మిగానే, సా॥ 5.30 హిందుస్థానీ సంగీతం 5.45 ఫిల్మిగానే, 7.05 పాశ్చాత్య సంగీతం, 8.05 కన్నడ కార్యక్రమం - కుటుంబ నియంత్రణపై నాటిక - రచన ఆర్. మోహన్. 9.00 ఫిల్మిగానే,

మద్రాస్ - ఎ (211.3 మీటర్లు)

ఉ॥ 6.35 సంగీతామృతం: మునిరి షణ్ముఖాణ్ణ అయ్యర్, 7.45 సంగీతమాల. 8500 లలిత శేషాద్రి, 9.04 చిత్రగానం. మా॥ 12.04 రుక్మిణీ రామచంద్రన్, 12.50 మెలిశై: ఎస్. ఇ. పొన్నుస్వామి, 1.30 జె రామయ్య వయోలిన్, 2.10 రుక్మిణీ రామచంద్రన్. 2.30 జె. రామయ్య: వయోలిన్. సా॥ 5.04 జి ఎం. దండపాణి: వీణ. 6.55 చిత్రగానం. 7.05 రాధ్రి లావణ్యపథ ఈరోజు. 8.04 నాటిక (తమిళం). 9.45 పామాలై. 10.00 మిరుంబి కెడ్డు.

మద్రాస్-బి (410.7 మీటర్లు)

ఉ॥ 6.35 యూనివర్శిటీ ఆఫ్ ది ఎయిర్. 7.04 విరామ సంగీతం, మా॥ 12.40 వాద్య సంగీతం. 1.04 పాశ్చాత్య సంగీతం సా॥ 5.30 పాశ్చాత్య సంగీతం, 6.30 జయదుందుభి-నాటిక, రచన: బి ఎల్. నరసిమరావు. యు. రాధాకృష్ణశర్మ, 7.15 ఇంగ్లీషు భారతం, 8.15 పాశ్చాత్య సంగీతం, 9.15 ప్పాటిలైట, 9.30 సుబ్బులక్ష్మి సుబ్రహ్మణ్యం. 10.00 పాశ్చాత్య సంగీతం.

కృతజ్ఞతలు

మా మూడవ కుమార్తె చి॥ సౌ॥ ఉదయశ్రీ (B A) ని చి॥ డాక్టర్ భూపాలి (M.B.B.S) కు: మా నాల్గవకుమార్తె చి॥సౌ॥ శారద (B.SC) ను చి॥ డాక్టర్ గంగాధరరావు (M.SC. P.H.D) కు యిచ్చి మద్రాస్‌లో ఈ నెల 2వ తేదీన వివాహం జరిపిన సందర్భంలో విచ్చేసి-నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దలకు, మిత్రులకు, శుభాకాంక్షలు తెల్పిన శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఇట్లు,
గుమ్మడి వెంకటేశ్వరరావు, గుమ్మడి లక్ష్మీనరస్వతి,

పోలింగ్ వింతలు - విశేషాలు

బెంగుళూరు, మార్చి 6— ఒక్క తుమ్కూరి పట్టణంలో ఒక పోలింగ్ బూత్ వద్దకు ఇతరుల పేర్లపై దొంగఓటు పోల్ చేయడానికి వచ్చిన ముగురిని అధికారులు వున్న పోలింగు ఆఫీసరు పట్టుకొని, పోలీసులకు అప్పగించారు.

నెల రోజుల క్రితం నగరం నుంచి బదిలీఅయి వెళ్ళిన ఒక ప్రభుత్వోద్యోగి పేరుమీద ఓటు పోల్ చేసివిడ్డవని తనను ఒక స్థానిక రాజకీయపార్టీ వాయిదాకు కోరారని వారిలో ఒక వ్యక్తి చెప్పాడు. అతను కూడా.

* * * *

బెంగుళూరు, మార్చి 6— ఇక్కడి బసవన్‌గుడి నియోజకవర్గంలోని వినోదానగరి ఓటరు తమ ఓటు హక్కు వినియోగించడానికి ఎందుకో జంకినట్లు తెలిసింది

మొత్తం 441 ఓటర్లలో పోలింగ్ ముగిసే సమయానికి ఓటు చేసిన వారు 48 మంది మాత్రమే. మధ్యాహ్నం 12.30 గంటల వరకు మూడే మూడుఓట్లు పోల్ అయినాయి.

* * * *

హాస్సన్, మార్చి 6— హాస్సన్ - గ్రామీణ నియోజకవర్గంలోని లామింగ్టన్ హైస్కూల్ బూత్ వద్దకు 105 సంవత్సరాల వృద్ధుడు వచ్చి ఓటు చేశాడు.

హాస్సన్ నగరంలోని ఒక బూత్‌లో మార్కింగ్ పెన్సిల్ పంపిణీ కొంతసేపు పోలింగు నిలిచిపోయింది.

ఎన్నికల బహిష్కరణ

బీహార్ షరీఫ్, మార్చి 6— బిహార్ షరీఫ్ నియోజకవర్గంలోని ఉమ్మదా, షెర్వార్ గ్రామాల ప్రజలు అసెంబ్లీకి పోటీచేస్తున్న అభ్యర్థులపట్లఅసంతృప్తినూపకంగా ఓటింగ్ బహిష్కరించారు

ఎన్నికలలో పాల్గొనరాదన్న తమ నిర్ణయానికి ఈ రెండు గ్రామాలలోని మొత్తం 1500 మంది ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

తమ గ్రామానికి అప్రోచ్‌రోడ్లు వేయమని ఎన్నో సంవత్సరాలుగా కోరుతున్నా ఒక్క అభ్యర్థి కూడా ఇన్నాళ్ళు తమగోడు పట్టించుకోనందుకు నిరసనగా ప్రజలు ఎన్నికలు బహిష్కరించారు.

* * * *

సంగారెడ్డి జిల్లాలోని వాల్వా నియోజకవర్గంలోని అప్రావదు బూత్‌లో నూటికి నూరు ఓటు పోల్ అయినాయి.

* * * *

జనస్కాంత నియోజకవర్గంలోని విరామ్ పూర్ గ్రామంలో పన్నెండ్రోజుల మధ్యాహ్నం మూడు గంటలవరకు ఒక్క ఓటు కూడా పోల్ కాలేదు. మరి రెండు గ్రామాలలో పోలింగ్ ముగింపు సమయానికి ఒకటిన్నర శాతం ఓటు కూడా పోల్ కాలేదు.

* * * *

మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలోని దాభోల్ వద్ద ఓటు వేయడానికి వచ్చిన అనేక మంది మహిళలు ఓటు వేసే ముందు పోలింగ్ బూత్ బయట పాద రక్షలు వదలి వెళ్ళి ఓటు వేశారు.

బొంబాయి కాంగ్రెస్ శివసేన వలంటీర్ల కొట్లాటలు

బొంబాయి, మార్చి 6-ఉత్తర బొంబాయిలోని ఘాట్కోపార్ ప్రాంతాలలో కాంగ్రెసు, శివసేన వలంటీర్ల మధ్య పెక్కు ఎన్నికల కొట్లాటలు జరిగినట్లు, ఎదురుకాల్పులు జరిపినట్లు తెలుస్తున్నది.

గాయపడిన వారిని ఆస్పత్రిలో చేర్చినట్లు పోలీసులు చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ ఊరేగింపుపై శివసేన వలంటీరు కాల్పులు జరపగా 25 మందికి గాయాలు తగిలినట్లు బొంబాయి పి. టి. ఐ. ప్రకటనను బట్టి తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాల్‌లో అరుగురి మరణం

ఎన్నికల కొట్లాటలలో

కలకత్తా, మార్చి 6. కలకత్తా బర్వాన్ 25 పరగణాలలో గత 24 గంటల కాలంలో ఎన్నికల కొట్లాటల వల్ల అరుగురు మరణించినట్లు, కనీసం పది మందికి గాయాలు తగిలినట్లు తెలుస్తున్నది. వీరిలో అయిదుగురు పరిస్థితి క్షమంగా వున్నది.

24 పరగణాల జిల్లా మేజస్ట్రేట్ ఆ ప్రాంతాలలో విన్నర్రాత్రితొమ్మిది గంటల నుంచి తొమ్మిది గంటలపాటు కర్ఫ్యూ విధించాడు.

దమ్‌దమ్ వద్ద కాంగ్రెసు ఊరేగింపుపై బాంబులతో దాడి జరిపినప్పుడు అయిదుగురు మరణించారు.

మన ధర్మం... వీర లక్షణం!

ఆర్థిక స్వాతంత్ర్యం లేని రాజకీయ స్వాతంత్ర్యం నిష్ప్రయోజనం, మన అవసరాల్లో నూరు పాళ్లూ స్వయం సమృద్ధి పొందిన నాడు మనకు బలం చేకూరుతుంది.

—శ్రీమతి ఇందిరా గాంధి

స్వశక్తి విధానం

స్వదేశీ విధానం అనే దృఢమైన పునాది మీదనే గోల్డెన్ టొబాకో కంపెనీ స్థాపించబడ్డది. స్వదేశీ విధానానికి వెన్నెముక స్వశక్తి. ఆ భావమే మమ్ములను ఎప్పుడూ ముందడుగు వేయిస్తున్నది. విదేశ గుత్త వ్యాపారుల ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ, పోరాడుతూ మా కంపెనీ భారతీయ సిగరెట్ల పరిశ్రమలో ప్రముఖ స్థానం చూరగొన్నది. ఇప్పుడు బాగా విస్తృతి చెందనున్న సమయంలో గోల్డెన్ టొబాకో వారు మన ధర్మం, వీర లక్షణం అయిన స్వశక్తి విధానానికి పునరాంకితం అయినారు.

ఇండియా స్వంతం, మీ స్వంతం కూడా!
సవరణాలు—ప్రతీది 100 పాళ్లు దేశీయం అలాకాక ఇండియాలో ఎక్కువగా విదేశ యాజమాన్యాన తయారయ్యే అత్యధిక సిగరెట్ల వల్ల అమూల్యమైన మన విదేశ మారక ద్రవ్యం నష్టమై పోతున్నది.

గోల్డెన్ టొబాకో కంపెనీ లిమిటెడ్

పూర్తిగా భారతీయమైనది—
• యాజమాన్యం • అజమాయిషీ
• నిర్వహణ • సాంకేతిక నైపుణ్యం
టొబాకో హౌస్, విల్లింగ్డన్, బొంబాయి-56

GT (SP)-20-TEL